విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

శనివారం 14 సెప్టెంబరు 2024 8 పేజీలు

ప్రణాళికతో ధాన్యం సేకరణ

కలెక్టర్ వెట్రిసెల్వి

విశాలాంధ్ర-ఏలూరు: ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట ప్రణాళికతో రైతులు సంతృప్తి చెందేలా ధాన్యం సేకరించేందుకు సంబంధిత శాఖల అధికారులు, మిల్లర్లు, ట్రాన్స్ పోర్టర్లు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో రైస్ మిల్లర్లు, పౌర సరఫరాలు, రైతులు, తహశీల్దార్లు, వ్యవసాయశాఖ అధికారులు, ట్రాన్స్ పోర్టర్లు, తదితరులతో ధాన్యం సేకరణకు ముందస్తు ప్రణాళికలో భాగముగా పాటించవలసిన ఏర్పాట్లపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో సుమారు 5.60 లక్షల మెట్రిక్ టన్నులధాన్యం దిగుబడి రావచ్చని అంచనా ఉండగా అందులో సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు పటిష్ట ప్రణాళికతో ఏర్పాట్లు ▶మిగతా 2లో..

281 మందికి పింఛను కట్

- **మెడికల్ పింఛన్లు పొందుతున్న 668 మందిలో 281 మంది పింఛన్లకు అనర్హులు**
- **కలెక్టర్ మహేష్ కుమార్ వెల్లడి**

విశాలాంధ్ర - అమలాపురం : జిల్లాలో మెడికల్ పింఛన్లు పొందుతున్న వారిలో అనర్హులు అధికంగా ఉన్నట్లు క్షేత్రస్థాయి పరిశీలనలో తేలిందని కలెక్టర్ మహేష్ కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మంచానికి లేదా వీల్ చైర్‌కే పరిమితమైన వారు, వారి బాగోగులు చూసుకునే వ్యక్తులు జీవనం గడపడానికి రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ పింఛన్ల కింద ప్రతి నెల 15 వేల రూపాయలు అందిస్తుందన్నారు. కొంతమంది వ్యక్తులు మెడికల్ బోర్డుల ద్వారా మంచానికే పరిమితమైనట్లు తప్పుడు ధృవపత్రాలు పొంది అర్హత లేకపోయినా మెడికల్ పింఛన్లు పొందుతున్నట్లు ఫిర్యాదులు అందడంతో క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి ఐదు వైద్యాధికారుల బృందాలను నియమించి గత నెల రోజుల నుంచి లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వెరిఫికేషన్ చేశారన్నారు. ఒక్కో వైద్యాధికారుల బృందంలో ఒక ఆర్థోపెడిషియన్, మెడికల్ ఆఫీసర్, జనరల్ సర్జన్ ఉన్నారన్నారు. ఈ వైద్యాధికారుల బృందాలు జిల్లాలో మెడికల్ పింఛన్లు పొందుతున్న 668 మంది ఇంటికి వెళ్లి మెడికల్ పింఛన్లు పొందుతున్న వ్యక్తులు అర్హులా కాదా అని పరిశీలించి నివేదిక సమర్పించారన్నారు. మెడికల్ పింఛన్లు పొందుతున్న 668 మందిలో 374 మంది 15 వేల రూపాయల మెడికల్ పెన్షన్లు పొందడానికి అర్హులని తేలిందన్నారు. 255 మంది మెడికల్ పింఛన్లు పొందడానికి అనర్హులని, కాని దివ్యాంగ పింఛన్లు 6 వేల రూపాయలు పొందడానికి అర్హులన్నారు. 26 మంది మాత్రం ఎటువంటి పెన్షన్లు పొందడానికి అర్హులు కాదని డాక్టర్ల బృందం నివేదించింది అన్నారు. వైకల్యం కలిగి దివ్యాంగ పింఛన్లు పొందడానికి అర్హులై ఉండి మెడికల్ పింఛన్లు పొందడానికి అర్హత లేని 255 మందికి దివ్యాంగ పెన్షన్ల కింద 6 వేల రూపాయలు పింఛన్లు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సెర్ప్‌కు నివేదించామన్నారు. ఎటువంటి పించను పొందడానికి అర్హత లేని 26 మందికి జిల్లాస్థాయిలోనే పింఛన్లు నిలిపివేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగ పింఛన్లను 3000 నుంచి 6000 రూపాయలకు మెడికల్ పింఛన్లను ఐదువేల నుంచి 15 వేల రూపాయలకు పెంచిందన్నారు. తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సమర్పించి అధిక మొత్తంలో అర్హత లేకపోయినా పింఛన్లు పొందు తున్న కారణంగా జిల్లాలో ప్రతి నెల సుమారుగా 30 లక్షల రూపాయలు అదనంగా రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడుతుందన్నారు. అర్హత లేకపోయినా అర్హత ఉన్నట్లు సర్టిఫికెట్లు మంజూరు చేసిన రాజోలు, అమలాపురం, రాజమండ్రి, కాకినాడ పరిధిలోని మెడికల్ బోర్డులలోని అధికారులపై విచారణ జరుపుతామన్నారు. డిఎంహెచ్‌ఓ, డిసిహెచ్‌ఎస్, ఏరియా హాస్పిటల్ల సూపరింటెండెంట్లతో కమిటీ ఏర్పాటు చేసి తప్పుడు ధృవీకరణ పత్రాలు మంజూరు చేసిన వైద్యాధికారులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

కర్మాగారాలలో భద్రతా చర్యలు

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర-భీమవరం: జిల్లాలోని కర్మాగారాల్లో కట్టుదిట్టమైన ప్రమాద రహిత భద్రతా చర్యలను తీసుకోవాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబం ధిత యాజమాన్యాలను ఆదేశించారు. శుక్రవారం స్థానిక వశిష్ట సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన కర్మాగారాల్లో తీసుకోవాల్సిన ప్రమాద రహిత భద్రత చర్యలపై సంబంధిత అధికారులు, పరిశ్రమల యజమానులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 53 పరిశ్రమలలో రెండు పరిశ్రమలు "ఏ" కేటగిరి కింద, 51 పరిశ్రమలు "బి" కేటగిరి కింద నమోదు చేసినట్టు తెలిపారు. వీటిలో ఆరు కెమికల్ పరిశ్రమలు అత్యంత ప్రమాదంగా గుర్తించామన్నారు. వీటిలో తణుకు జయలక్ష్మి ఫెర్టిలైజర్స్, తణుకు ది ఆంధ్ర షుగర్స్, ఇరగవరం మండలం కె.ఇల్లిందలపర్రు గ్రామంలోని వాన్‌బర్రి లిమిటెడ్, తణుకు మండలంలోని పైడిపర్రు ప్లట్స్ టెక్ ల్యాబ్స్ లిమిటెడ్, కాళ్ల మండలం జక్కారం గ్రామంలోని మల్లిఖార్జున్ కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్, తణుకు ఆంధ్ర షుగర్ లిమిటెడ్‌లోని యాస్ప్రిన్ ప్లాంట్ ఉన్నాయన్నారు. అత్యంత ప్రమాదకర పరిశ్రమలతో పాటు, మిగతా పరిశ్రమంలో కూడా నిర్ణీత షెడ్యూల్ ప్రకారం తనిఖీ చేసి లోటుపాట్లను సంబంధిత యాజమాన్యాలకు తెలియజేయాలన్నారు. పరిశ్రమల యాజమాన్యాలు భద్రతా ప్రోటోకాల్‌లను తప్పక అనుసరించాలని ఆదేశించారు. పరిశ్రమలలో ▶మిగతా 2లో..

రైతాంగాన్ని ఆదుకోవాలి

- రుణాలు రీ షెడ్యూల్ చేయాలి
- బ్యాంకర్లకు కలెక్టర్ వెట్రిసెల్వి విజ్ఞప్తి

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లాలో ఇటీవల కురిసిన భారీవర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని, ప్రజలను ఆదుకోవాలని కలెక్టర్ కె. వెట్రిసెల్వి బ్యాంకర్లకు విజ్ఞప్తి చేశారు. స్థానిక కలెక్టరేట్‌లోని గౌతమీ సమావేశపు హాలులో శుక్రవారం జిల్లాలో వరదల కారణంగా నష్టపోయిన రైతాంగం, ప్రజలకు రుణ సౌకర్యం పై బ్యాంకర్లతో ప్రత్యేక డిసిసి సమావేశం ఏర్పాటుచేసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో కనీవినీ ఎరుగని రీతిలో 15 రోజులపాటు ▶మిగతా 2లో..

సమస్యల పరిష్కారం ఏపీయూడబ్ల్యూజే లక్ష్యం

విశాలాంధ్ర - గండేపల్లి : జర్నలిస్టుల సమస్యల పరిష్కారం ఏపీయూడబ్ల్యూజే లక్ష్యమని పలువురు యూనియన్ నేతలు పేర్కొన్నారు. ఏపీయూడబ్ల్యూజె జగ్గంపేట నియోజకవర్గ సమావేశం శుక్రవారం గండేపల్లి మండలంలో జరిగింది. స్థానిక స్త్రీ శక్తి భవనంలో నియోజకవర్గ కార్యదర్శి చింతల రాంబాబు ఆధ్వర్యంలో సంఘ జిల్లా కోశాధికారి వి. వెంకటరత్నం అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిధులుగా నియోజకవర్గ అధ్యక్షులు అడపా వెంకట్రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు అడపా శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు మాట్లాడుతూ నిబద్ధతతో పని చేస్తే జర్నలిస్టుగా మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఏపీయూడబ్ల్యూజే సంఘ సభ్యులుగా గర్వంగా చెప్పుకోగలిగే పరిస్థితి సంఘానికి ఉందన్నారు. అనంతరం గండేపల్లి మండల నూతన కమిటీని ఎంపిక చేశారు. మండల అధ్యక్షులుగా ఎన్‌టీవీ సూరిబాబు, ప్రధాన కార్యదర్శిగా సాక్షి శ్రీధర్, కోశాధికారిగా విశాలాంధ్ర సతీష్, ఉపాధ్యక్షులుగా జే అప్పలరాజు, జెఎల్ టివి, జాయింట్ సెక్రటరీగా బీసీఎన్ న్యూస్ విజయ్, ఉపాధ్యక్షునిగా ఈరోజు ప్రదీప్, సహాయ కార్యదర్శిగా విబిసి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా చైతన్య, వి. శ్రీనివాస్, ఎన్ వీరన్న, ఎం సత్తిబాబు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. నియోజకవర్గ మహిళా ప్రతినిధిగా అగ్నిధ్రువం ▶మిగతా 2లో..

అక్టోబర్ 2న స్వచ్ఛత హి సేవా

- సెప్టెంబరు 17 నుంచి అక్టోబర్ ఒకటవ తేదీ వరకు 'స్వచ్ఛత హి సేవ' కార్యక్రమాలు
- యువత భాగస్వామ్యంతో విజయవంతం చేద్దాం : కలెక్టర్ ప్రశాంతి

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : 'స్వచ్ఛత హి సేవా పక్షం రోజులు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 1 వరకు ప్రజలు, ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు పి ప్రశాంతి స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి స్వచ్ఛత హి సేవా 2024 పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ, స్వచ్ఛత హి సేవా 2024 కార్యక్రమం ప్రజల భాగస్వామ్యం - అవగాహన, సంపూర్ణ భాగస్వామ్యం, ఆరోగ్య పరీక్షలు - సామాజిక భద్రత కల్పించడం కోసం స్థానిక సంస్థలు, సమన్వయ శాఖలతో మూడు అంశాలతో కూడి కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. పదిహేను రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాల్లో యువతను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చెయ్యాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

వరద బాధితులకు భాష్యం స్కూల్ విద్యార్థుల వితరణ

విశాలాంధ్ర - కైకలూరు : స్థానిక భాష్యం పాఠశాల విద్యార్థులు సమాజ సేవలో అంతర్భాగంగా మేము సైతం అంటూ వరద బాధితులకు తమ వంతు సహాయాన్ని అందించడానికి విరాళాలను సేకరించారు. ఇటీవల విజయవాడ ముంపు బాధితులకు అండగా భాష్యం తమ వంతు విద్యార్థినీ విద్యార్థులు సాయం చేసారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జి.రామాంజ నేయులు మాట్లాడుతూ 'ప్రార్థించేపెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న" అనే సూక్తిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు చేసిన ప్రయత్నాన్ని అభినందించారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులు, తాను కలిసి రూ. 5,00,000 విరాళాలు సేకరించామని తెలిపారు. అనంతరం అత్యధిక విరాళాలు సేకరించిన విద్యార్థులు గీతిక, అక్షర, తనుశ్రీ, అఫ్రిన్, చంద్రిక, చరణ్ దత్తాలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్ర మానికి సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్ర మంలో హెచ్.ఎమ్.సరిత, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

సర్పంచ్‌పై చర్యలు తీసుకోకపోతే సభ్యుల మూకుమ్మడి రాజీనామా

విశాలాంధ్ర - కైకలూరు : కైకలూరు గ్రామ పంచాయతీ సర్పంచి అవినీతి,అక్రమాలపై వారం లోపు చర్యలు తీసుకోకపోతే మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తా మంటూ 13 మంది వార్డు సభ్యులు హెచ్చరించారు. ఈ మేరకు 15వ వార్డు సభ్యుడు కెవి ఎన్ఎం నాయుడు నివాసం వద్ద విలేకర్ల సమావేశం ఏర్పాటుచేసి ఉన్నతాధికారులకు అల్టిమేటం జారీ చేశారు. ఈ సందర్భంగా కైకలూరు పంచాయతీ పాలక వర్గం సభ్యులు మాట్లాడుతూ గత మూడేళ్ల ఉప సర్పంచి నిబంధనలకు విరుద్ధంగా రూ.1.84 కోట్లు అవినీతి, అవకతవకలకు పాల్పడ్డారని, తాము గతంలో పలుమార్లు ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ, పంచాయతీ కమిషనర్, ఏలూరు జిల్లా కలెక్టర్, ఏలూరు జిల్లా డీపీఓలకు ఫిర్యాదు చేశామన్నారు. తమ ఫిర్యాదులపై గతంలో జంగారెడ్డి గూడెం డివిల్పిఓ, ఇటీవల ఏలూరు డివిల్పిఓలతో విచారణ చేయించారన్నారు. విచారణ నివేదికలను ఏలూరు జిల్లా కలెక్టర్కు అందజేశామని చెబుతున్నారని, ఆ నివేదికల్లో ఏమిని ఇచ్చారో కూడా తమకు తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే నివేదికను బహిర్గతం చేసి జిల్లా కలెక్టర్ సర్పంచిపై చర్యలు తీసుకోవాలని వార్డు సభ్యులు డిమాండ్ చేశారు. సమావేశంలో పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా నిలవండి

విశాలాంధ్ర - కైకలూరు: మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ బాధితులకు అండగా నిలవాలని ఎమ్మెల్యే,మాజీ మంత్రి డాక్టరు కామినేని శ్రీనివాస్ అన్నారు. కైకలూరు నియోజవర్గ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు వరద బాధితులకు రూ 50 వేలు ఆర్థికసాయాన్ని శుక్రవారం కైకలూరు ట్రావెల్స్ బంగ్లాలో ఎమ్మెల్యే కామినేనికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కైకలూరు, మండవల్లి, కలిదిండి, ముదినేపల్లి మండలాల పరిధిలో ఉన్న విలేకరులు పాల్గొన్నారు.

మద్దిపోటిని పరామర్శించిన ఎంపీ మహేష్ యాదవ్

విశాలాంధ్ర-కామవరపుకోట: తేదేపా కామవరపుకోట మండల సీనియర్ నాయకులు మద్దిపోటి నాగేశ్వరరావు ఇటీవల జరిగిన కారు ప్రమా దంలో గాయాలపాలైన సంఘటన విదితమే. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ మద్దిపోటివారి గూడెంలో నాగేశ్వరరావు స్వగృహానికి వెళ్ళి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమాలలో పాల్గొనాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నందిగం బాబీ, జాలపర్తి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

జిల్లా జడ్జి పురుషోత్తం వెల్లడి

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు : రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా 3వ జాతీయ లోక్ అదాలత్‌ను సెప్టెంబరు 14న నిర్వహిస్తు న్నట్లు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. పురుషోత్తమ కుమార్ తెలిపారు. స్థానిక జిల్లా కోర్టులో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. పురుషోత్తమ కుమార్ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 14న జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్‌అదాలత్‌ను నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. లోక్‌అదాలత్‌లో కేసులు పరిష్కరించ డానికి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా 4543 కేసులను రాజీయోగ్యమైనవిగా గుర్తించా మన్నారు. జిల్లావ్యాప్తంగా 33 లోక్ బెంచిలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. దూర ప్రాంతాల్లో ఉండే రాజీచేసుకోదలచిన వారు ఆన్ లైన్ ద్వారా కేసులు పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ముందస్తు మధ్యవర్తిత్వం ద్వారా 72 కేసులను రాజీ చేసినట్టు వెల్లడించారు. ఈ సమావేశంలో పర్మినెంట్ లోక్ అదాలత్ చైర్ పర్సన్ ఎ.మేరీగ్రేస్ కుమారి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్నప్రసాద్, ఆంధ్రప్రదేశ్ బార్ అసోసియేషన్ సభ్యులు బి.వి.కృష్ణారెడ్డి, ఏలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సీతారాం ఉన్నారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం

విశాలాంధ్ర- తాడేపల్లిగూడెం : స్వాభిమాన్ ఫౌండేషన్ ద్వారా ప్రత్తిపాడు లోని ఫుడ్ ఫ్యాక్స్ అండ్ ఫెర్టిలైజర్స్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని శాసనసభ్యులు బొలిశెట్టి. శ్రీనివాస్ పేర్కొన్నారు. స్వాభిమాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జువ్వలపాలెంలో ఆర్ఓ ప్లాంట్ ప్రారంభోత్సవంతో పాటు, ప్రత్తిపాడు లోని ప్లాంట్స్ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం లో ఒక పెద్ద ఇండస్ట్రీ గా ఉన్న ఫుడ్ పాట్స్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేస్తున్న ఓపి గోయెంకా అభినందనీయులని అన్నారు. రాచర్ల రోడ్లో అనాధ పిల్లలకు ఉన్నత విద్యను అభ్యసించేలా అత్యాధునిక సదుపాయాలతో పాఠశాల హాస్టల్ను ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలిచింది ఫుట్ పాడ్స్ అన్నారు.

ఏపీయూడబ్ల్యూజే లక్ష్యం

(1వ పేజీ తరువాయి)

రమ్యను సభ్యులంతా బలపరిచారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు నేదూరి లక్ష్మణరావు, మద్దాల బ్రదర్స్, కాపారపు భాస్కరరావు, రాయుడు సూర్య ప్రకాష్ రావు, జగ్గంపేట మండల అధ్యక్షులు చిక్కాల మణికంఠ, కార్యదర్శి బొదిరెడ్డి దుర్గారావు, ఉపాధ్యక్షులు వలీ ఖాన్, సహ కార్యదర్శి మోటే పల్లి ఆనంద్ కుమార్, ఏపీయూడబ్ల్యూజే సభ్యులు పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఆదుకోవాలి

(1వ పేజీ తరువాయి)

భారీవర్షాలు, వరదల భారీ విపత్తును సృష్టించా యన్నారు.రైతులు తమ చేతికందే పంటను నష్టపోయా రని, ప్రజలు అనేక విధాలుగా నష్టపోయారన్నారు. ఇటువంటి పరిస్థితులలో జిల్లాలో ప్రకృతి సృష్టించిన విలయాన్ని విపత్తు గా ప్రకటించి, రైతులు, ప్రజలకు బ్యాంకర్లు ఉపశమన చర్యలు చేపట్టాలన్నారు. భారీ వర్షాలు, వరదల కారణంగా కొల్లేరు ప్రాంతంలోని కైకలూరు, కలిదిండి, పెదపాడు, ఏలూరు రురల్, మండవల్లి, నూజివీడు, ముసునూరు, అగిరిపల్లి, కుక్కునూరు, వేలేరుపాడు, తదితర మండలాల్లో అధిక నష్టం కలిగిందన్నారు. వరదల కారణంగా రైతులు ముఖ్యంగా వరి, మత్స్య, ఉద్యానపంటల రైతులు బాగా నష్టపోయారని, పాడిపశువులు కూడా చనిపోయాయన్నారు. బ్యాంకుల ద్వారా తీసుకున్న రైతుల పంట రుణాలను రీ షెడ్యూల్ చేయడం, ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన ద్వారా రైతులకు ప్రయోజనం కల్పించాలన్నారు. సమావేశంలో యూనియన్ బ్యాంకు రీజనల్ హెడ్ ఎన్ శ్రీనివాస్, డిఆర్డిఏ పీడీ ఆర్.విజయరాజు, పశు సంవర్ధక శాఖ జేడీ డా.జి.నెహ్రూబాబు, ఉద్యానవనాలు శాఖ డిడి కె.రామ్మోహన్, మత్స్య శాఖ జేడీ నాగలింగాచారి తదితరులు పాల్గొన్నారు.

భద్రతాచర్యలు

(1వ పేజీ తరువాయి)

భద్రతా చర్యలపై వర్క్ షాప్‌ను ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో విజయవాడ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కె.శ్రీనివాసరావు, భీమవరం ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ బి.రామకృష్ణ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, ఏపీపీసీబీ ఈఈ వెంకటేశ్వర్లు, జిల్లా కార్మిక శాఖ అధికారి ఏ.లక్ష్మి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి.శ్రీనివాసరావు, డ్వామా పిడి ఎం.ప్రభాకర్ రావు, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ ఎ.నాగేంద్ర ప్రసాద్,వివిధ పరిశ్రమల యజ మానులు, ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం సేకరణ

(1వ పేజీ తరువాయి)

చేయాలన్నారు. జిల్లాలో వరి పండే ప్రతీ గ్రామంలో దిగుబడి అంచనా ప్రకారం 3 కేట గిరీలు చేసి 247 ధాన్యం రైతు సేవాకేంద్రాలను క్లస్టరింగ్ ద్వారా కొనుగోలు కేంద్రాలుగా గుర్తించామన్నారు. ధాన్యం కొనుగోలులో ఎటువంటి ఇబ్బంది లేకుండా నిరంతర పర్యవేక్షణ ఎంతో అవసరమన్నారు. అక్టోబరు 2వ వారం నుంచి ప్రారంభమై ఫిబ్రవరి నాటికి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ముగుస్తుంద న్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ లో ధాన్యంను క్వింటాలుకు కామన్ రకమును రూ. 2,300, గ్రేడ్ ఏ రకమును రూ. 2,320 చొప్పున ప్రభుత్వంవారు (కనీస మద్దతు ధరకు) కొనుగోలు చేయనున్నట్టు తెలిపారు. జిల్లాలో ఈ పంట నమోదును త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న రైస్ మిల్లర్స్ అసోషియేషన్ సభ్యులు,ట్రాన్స్ పోర్టర్లు, తదితరులు ధాన్యం సేకరణలో పలు అంశాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు సమావేశంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజరు కె. మంజూ భార్గవి, ఏలూరు ఆర్డిఓ ఎన్ఎస్ కె ఖాజావలి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎస్ కె. హబీబ్ బాషా, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, ఉప రవాణా కమీషనరు ఎస్. శాంతకుమారి, డిసిఓ శ్రీనివాస్, మార్కెటింగ్ ఎడి గుప్తా, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు, ట్రాన్స్ పోర్ట్ అసోషియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బస్‌పాస్‌ల అందజేత

విశాలాంధ్ర - భీమడోలు : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూళ్ళ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థిని విద్యార్థులకు ఆర్టీసీ వారి ద్వారా ఉచిత బస్సు పాసులు శుక్రవారం విద్యార్థిని, విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీఎస్ఆర్టీసీ తాడేపల్లిడిపో మేనేజర్ వై. సత్యనారాయణమూర్తి బస్సు పాసుల దాత కందులపాటి శ్రీనివాసరావు, మేనేజింగ్ డైరెక్టర్ సిటీ కేబుల్ అండ్ కమ్యూనికేషన్- తాడేపల్లిగూడెం వారు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భువనేశ్వరరావు అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. 150 విద్యార్థిని,విద్యార్థులకు ఉచిత బస్సు పాసులకు(ఐడి కార్డులు) నిమిత్తం అగు ఖర్చుని బస్సు పాసులు దాత కందులపాటి శ్రీనివాసరావు ఆర్టీసీ వారికి అందజేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాయం సుజాత పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కె. రామలక్ష్మి, విద్యా కమిటీ కోఆప్షన్ సభ్యులు ఎం. ప్రసాద్, ఏ.పీ.ఎస్.ఆర్టీసీ పి.ఆర్.ఓ దొంతలవిజయకుమార్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. కందులపాటి శ్రీనివాసరావును ఆర్టీసీ డిపో మేనేజర్, శాలువతో సత్కరించి, మెమెంటో అందజేశారు.

క్రీడాకారుల ఎంపిక

విశాలాంధ్ర-లింగపాలెం: నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే పాఠశాలల క్రీడా పోటీలకు లింగపాలెం మండలం నుంచి పలువురు క్రీడ కారులను ఎంపిక చేశారు. అండర్-14, అండర్-17 విభాగాలకు సంబంధించి క్రీడాకారులు ఎంపిక సింగగూడెం ఉన్నత పాఠశాలలో గురు, శుక్రవారాలలో జరిగింది. దాదాపు 300 మంది క్రీడా విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారు. వీరిలో 70 మంది క్రీడాకారులను నియోజవర్గ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. అథ్లెటిక్స్, చెస్, షటిల్, యోగ,కబడ్డీ, వాలీబాల్ పోటీలకు క్రీడాకారులను ఎంపిక జరిగింది. పోటీలను మండల విద్యాశాఖ అధికారి రామారావు ప్రారంభించారు. క్రీడాకారుల ఎంపిక క్రీడా అసోసియేషన్ కార్యదర్శి అలివేలు మంగ, వ్యాయామ ఉపాధ్యాయుల మండల కార్యదర్శి ప్రకాశ్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు శ్యామల కామేశ్వరరావు, సుబ్రహ్మణ్యేశ్వర రావుల ఆధ్వర్యంలో క్రీడాకారులను ఎంపిక చేశారు. ఈకార్య క్రమంలో సింగగూడెం ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు నళిని, సీనియర్ ఉపాధ్యా యులు తాకిన ప్రభాకర్ పాల్గొన్నారు. నియోజకవర్గ స్థాయి పోటీలు ఈనెల19,20,21 తేదీలలో చింతలపూడిలో జరగ నున్నాయని వ్యాయామ ఉపాధ్యాయులు తెలిపారు.

పోషక విలువల ఆహారాన్ని తీసుకోవాలి

విశాలాంధ్ర-లింగపాలెం: తల్లులు ఆరోగ్యంగా ఉన్నప్పుడు పిల్లల ఆరోగ్యం పై శ్రద్ధ చూపుతారని ఐ.సి.డి ఎస్.సిడిపిఓ మాధవి తెలిపారు. పోషకాహార మాస ఉత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రమైన లింగపాలెంలో అంగన్వాడీలు పలు కార్యక్రమాలు నిర్వహించారు. సిడిపిఓ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్య క్రమాలలో సామూహిక సీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. తల్లులు,పిల్లలకు చిరుధాన్యాలతో తయారుచేసిన పోషక విలువలు గల ఆహారాన్ని అందించటంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లింగపాలెం మండల ఇన్‌చార్జి ఎంపీడీవో రత్నకుమార్, సర్పంచ్ తగరం హేమలత, మండల విద్యాశాఖ అధికారి రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆచార్య ఆత్రేయ వర్ధంతి

విశాలాంధ్ర -భీమవరం: సాహితీ రచనా నందన వనంలో పారిజాతం ఆచార్య ఆత్రేయ అని, మనసు పరిమళించే కవిత్వం ఆచార్య ఆత్రేయదని కళారంజని నాటక పరిషత్ అధ్యక్షులు జవ్వాది శ్రీనివాస్, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి ఎం. సీతారామ ప్రసాద్, ఎస్ కే చాన్ భాషా అన్నారు. మనసు కవి ఆచార్య ఆత్రేయ వర్ధంతి కార్యక్రమాన్ని శ్రీవిజ్ఞానవేదిక, కళ సంస్థల అధ్వర్యంలో శుక్రవారం వెంకట్రమ థియేటర్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చైతన్య భారతి నాటక పరిషత్ నాయకులు భట్టిప్రోలు శ్రీనివాసరావు, బార్ అసోసియేషన్ సభ్యులు ఉండపల్లి రమేష్ నాయుడు మాట్లాడుతూ కొన్ని వేల పాటలు రచించిన మనసు కవి ఆచార్య ఆత్రేయ సినీరంగంలో ఆణిముత్యమని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఆచార్య ఆత్రేయ భీమవరం పలు మార్లు వచ్చారని, అనేక సాహిత్య సంస్థలలో ఆయన్ను సత్కరించారని అన్నారు. కార్యక్రమంలో మెంటే పూర్ణ చంద్రరావు, కొండ్రు శ్రీనివాస్, పులపర్తి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు వసుధా ఫౌండేషన్ రూ.1 కోటి విరాళం

విశాలాంధ్ర- పాలకోడేరు: పాలకోడేరు మండలం గరగపర్రు గ్రామానికి చెందిన వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు వరద బాధితుల సహాయార్థ నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 1కోటి చెక్కును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల్లో విద్య, వైద్య,ఉపాధి తదితర సేవా కార్యక్ర మాలకు తమ సంస్థ తరఫున కోట్లాది రూపాయలు వెచ్చించినట్లు తెలిపారు. ఇలాంటి విపత్కర కాలంలో తన వంతు సహకారం అందిస్తున్నందుకు చాలా సంతోషిస్తున్నానని అన్నారు.

నూజివీడు పట్టణ సిఐగా సత్య శ్రీనివాస్

విశాలాంధ్ర- నూజివీడు : నూజివీడు పట్టణ సిఐ గా పి. సత్య శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఇప్పటివరకు సీఐగా ఉన్న మూర్తి కావడంతో ఆయన స్థానంలో సత్య శ్రీనివాస్ శుక్రవారం సిఐగా బాధ్యతలు స్వీకరించారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం తాను అహర్నిశలు పనిచేస్తానని సత్య శ్రీనివాస్ తెలిపారు.

సీఎం సహాయనిధికి రూ.1 కోటి 63 లక్షల విరాళం

విశాలాంధ్ర- తణుకు: విజయవాడ వరద బాధితులను ఆదుకోవడానికి తణుకు నియోజకవర్గం నుండి రూ.1 కోటి 63 లక్షల 77 వేల 261లు విరాళం ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేసినట్లు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ తెలిపారు. శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాధాకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన పిలుపు మేరకు దాతలు , స్వచ్ఛంద సంస్థలు, పారిశ్రామిక వేత్తలు , ప్రజలు, విద్యార్థులు ఇలా అనేక మంది పెద్ద ఎత్తున స్పందించారని తెలిపారు. తెలుగుదేశం, జనసేన,బిజెపి నాయకులు, కార్యకర్తలు ఇలా అనేకమంది కలిసి స్వచ్ఛందంగా పాల్గొని రూ.1 కోటి 63 లక్షల 77 వేల 261లు ముఖ్యమంత్రి సహాయనిధికి చెక్‌ల రూపంలో అందించారని తెలిపారు. ఈ సమావేశంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మోక్షగుండం, కాటన్ ఆదర్శప్రాయులు

విశాలాంధ్ర -భీమవరం: మోక్షగుండం విశ్వేశ్వరయ్య, సర్ ఆర్థర్ కాటన్ వంటి ఆదర్శనీయమైన ఇంజనీర్లు కనీస వసతులు లేని రోజుల్లో ప్రాజెక్టులు నిర్మించి భారతదేశాన్ని అన్నపూర్ణగా తీర్చిదిద్దారని పోలవరం ప్రాజెక్ట్ హెడ్ వర్క్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. బాలకృష్ణ మూర్తి పేర్కొన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినోత్సవాన్ని పురస్కరించు కొని ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఇంజనీర్స్ డే నిర్వ హించారు. సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్, ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా) భీమవరం లోకల్ చాప్టర్, ఐఈఐ విద్యార్థి విభాగం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి సివిల్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ ఏసిఎస్వి ప్రసాద్ అధ్యక్షత వహిం చారు. కార్యక్రమానికి హాజరైన ఇంజనీరింగ్ నిపుణులు ముందుగా మోక్ష గుండం విశ్వేశ్వ రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సభలో బాలకృష్ణ మూర్తి మాట్లా డుతూ నూతనంగా నిర్మాణం జరుగుతున్న పోలవరం ప్రాజెక్ట్ గోదావరి డెల్టా ప్రాంతాల రైతులకు వరప్రసాదం అన్నారు. కాటన్ బ్యారేజీ నుండి కేవలం మూడు టీఎంసీలు నీరు మాత్రమే ఖరీఫ్ ప్రారంభంలో లభ్యం అవుతుందని పేర్కొన్నారు. సివిల్ ఇంజనీరింగ్ నిపుణులు కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.జగపతి రాజు మాట్లాడుతూ సివిల్ ఇంజనీర్లు నూతన టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, జనరేటి వ్ ఏఐ వంటి టెక్నా లజీలను ఉపయోగించి త్వరితగతిన నూతన కట్టడాల నిర్మాణాలకు ప్రాధాన్యత ఇవ్వాల న్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి .మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో అనేక ప్రాజెక్టుల నిర్మాణాల్లో తమ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉండి సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాల్లో ఆదర్శ వంతమైన కృషి చేస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. అనం తరం ముఖ్య అతిథిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఐ ఈ ఐ భీమవరం లోకల్ చాప్టర్ చైర్ పర్సన్ డాక్టర్ కె.సురేష్ బాబు, గౌరవ కార్యదర్శి డాక్టర్ ఎన్.గోపాల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఒకే రుణం రెండుసార్లు రికవరీ

- నట్టేట మునిగిన పోలవరం ప్రాజెక్టు బాధిత రైతులు
- బ్యాంక్ అధికారుల తీరుపై మండిపడ్డ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు

విశాలాంధ్ర-కుక్కునూరు : ఒక్కసారి తీసుకున్న రుణానికి రెండుసార్లు రికవరీ చేసిన బ్యాంక్ అధికారుల తీరుపై పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల రైతులు బెంబేలెత్తు తున్నారని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు, సిపిఐ మండల కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సమావేశం మండల పరిధిలోని ఇబ్రహీం పేటలో శుక్రవారం వెల్లంకి లక్ష్మణ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వెంకటాచారి మాట్లాడుతూ బడా పారిశ్రామిక వేత్తలకు లక్షల కోట్ల రూపాయిలు రుణాలు రద్దు చేసిన ప్రభుత్వాలు, బ్యాంకులు, సర్వసం కోల్పోతున్న పోలవరం నిర్వాసిత రైతుల రుణాలు మాఫీ చేయాల్సింది పోయి, ఒక్కసారి తీసుకున్న రుణాన్ని..రెండుసార్లు రికవరీ చేసి రైతుల నడ్డి విరిచారని బ్యాంకు అధికారులపై ధ్వజమెత్తారు. పోలవరం బ్యాక్ వ్యాటర్ వలన ముంపునకు గురైన కుక్కునూరు, వేలేరుపాడు మండల రైతాంగానికి చెందిన భూములను 2017లో భూసేకరణ చేసి రైతులకు నష్టపరి హారం బ్యాంకుల ద్వారా చెల్లించారని ఆయన అన్నారు.కుక్కునూరు, వేలేరుపాడు మండల రైతులు పరిహారానికి ముందు స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బూర్గంపాడు బ్రాంచిలో పంట రుణాలు తీసుకున్నారు. భూసేకరణ పరిహారం రైతులకు అందేలోపు స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బూర్గంపాడు బ్రాంచ్ అధికారులు తాను ఇచ్చిన రుణాలు రికవరీ కోసం కోర్టు నుండి అనుమతి పొందారని ఆయన అన్నారు. ఆ విధంగా రైతులకు తెలియకుండానే బ్యాంక్ అధికారులు రైతులకు వచ్చే పరిహారంలో రుణాల రికవరీ చేసుకోవడం జరిగిందని తెలిపారు .రికవరీ పోను మిగతా డబ్బులకు బ్యాంకుకు వెళితే మరలా రికవరీ చేసుకుని రైతులను నష్టపరిచారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో దెబ్బతిన్న పంటలను వెంటనే వ్యవసాయ అధికారులు సర్వే చేసి హెక్టార్ కు రూ. 25వేల నష్ట పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు నలజాల కృష్ణయ్య, నలజాల సూర్యం, నలజాల వీర వెంకయ్య, సత్తెనపల్లి బుల్లయ్య, వేముల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రక్తహీనత రాకుండా జాగ్రత్త వహించాలి

విశాలాంధ్ర-కాళ్ళ : నులిపురుగుల నుండి సంభవించు వార్మ్ ఇన్ఫెక్షన్, రక్తహీనత సమస్యలు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని కాళ్ళ వైద్యాధికారి సునీల్ అన్నారు. మండలంలోని కాళ్ల ఎంపీడీఓ కార్యాలయంలో నులి పురుగుల నివారణ కార్యక్రమంపై మండల స్థాయి అధికారులకు కన్వర్జన్స్ సమావేశం జరిగింది. డాక్టర్ సరాబు సునీల్ మాట్లాడుతూ నులి పురుగుల కార్యక్రమం ప్రతీ ఆరు నెల్లలకు ఒకసారి 1-19 సంవత్సరాల పిల్లలకు నులి పురుగుల నుంచి సంక్రమించు వర్మ్ ఇన్ఫెక్షన్, తద్వార వచ్చు రక్త హీనత వంటి సమస్యలు రాకుండా చెయ్యవచ్చునని తెలియజేశారు..సెప్టెంబర్ 17వతేదీన అన్నీ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో వేయనున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమలో ఎంపీడీఓ డాక్టర్ స్వాతి, డాక్టర్ సునీత, సూపర్వైజర్స్,ఏఎన్ఎం,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

గుండేరు వంతెన పై ద్విచక్ర వాహనాలకు అనుమతి

విశాలాంధ్ర-లింగపాలెం: ఆశన్నగూడెం, కళ్లచెరువు మధ్యన ఉన్న గుండేరు వాగు ఉధృతి తగ్గటంతో ద్విచక్ర వాహనాలు వెళ్లేందుకు అధికారులు అనుమతించారు. భారీ వాహనాలకు మాత్రం అనుమతిలేదు. లింగపాలెం,కేకోట మండలాలను కలుపుతూ గుండేరు వాగుపై నిర్మించిన వంతెన కొన్నేళ్ల క్రితం కూలింది. కాలువ ప్రవహించని సమయంలో ప్రత్యామ్నాయ మార్గాన్ని ఏర్పాటు చేసుకొని రాకపోకలు సాగిస్తున్నారు. ఇటీవల అధిక వర్షాలు పడటంతో ఈ కాలువపై పూర్తిగా రాకపోకలను నిషేధించారు. లింగపాలెం, కేకోట మండలాలకు సంబంధించి మూడు నాలుగు కిలోమీటర్ల దూరంలో రైతులకు, ప్రజలకు నిత్యం అవసరాలు ఉండటం వల్ల రాకపోకలు నిలిచిపోవటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మూడు, నాలుగు కిలోమీటర్ల వెళ్లే దూరానికి 20,30 కిలోమీటర్ల మేర చుట్టూ తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.దీనివల్ల ప్రజలు పడే ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ప్రస్తుతం కాలువలో నీరు తగ్గటంతో ద్విచక్ర వాహనాలు తిరిగేందుకు అనుమతిలిచ్చారు.

వాకర్స్ 201 జిల్లా గవర్నర్‌గా గోపి

విశాలాంధ్ర -భీమవరం: పదవులు బాధ్యతలను మరింత పెంచుతాయని మార్నింగ్ కాఫీ క్లబ్ కన్వీనర్ బోండా రాంబాబు, కో కన్వీనర్ ఓలేటి శ్రీనివాస్, పీఆర్వో భట్టి ప్రోలు శ్రీనివాస రావు అన్నారు. మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వడుపు గోపి వాకర్స్ 201 జిల్లా గవర్నర్‌గా 2026 సంవత్సరానికి ఏకగ్రీవంగా ఎంపికైన సందర్భంగా మార్నింగ్ కాఫీ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడుపు గోపి ఇచ్చిన ప్రతి బాధ్యతలను ఎంతో సక్రమంగా నిర్వర్తించి సంఘాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని, వాకర్స్ అసోసియేషన్ కు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో రాయప్రోలు భగవాన్, కొత్తపల్లి శివరామరాజు, తోట బోగయ్య, కారుమూరి సత్యనారయణ, కొత్త శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్దే ధ్యేయం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యం అని,పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. మండలంలో సరిపల్లి గ్రామంలో రూ.20 లక్షల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో, నూతనంగా నిర్మిస్తున్న సిసి రహదారికి శుక్రవారం శాసనసభ్యులు భూమి పూజ చేశారు. సిసి రహదారి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా చిర్రి బాలరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆధ్వ ర్యంలో అభివృద్ధి పనులు నిర్వహించడానికి,ఆంధ్ర రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని అన్నారు. సిసి రహదారులు, డ్రైనేజీలు, నిర్మించి ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూప నున్నట్టు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు తోట వీర వెంకట సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర- నూజివీడుటౌన్: మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం 14వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు మండల న్యాయ సేవల అధికార సంస్థ చైర్మన్, 15వ అదనపు జిల్లా జడ్జి ఏ నాగ శైలజ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజీ మార్గమున పరిష్కరించుకోదగిన అన్ని క్రిమినల్, బ్యాంక్ రికవరీ, ఎక్సైజ్, చెక్కు బౌన్స్, మోటార్ యాక్సిడెంట్ తదితర కేసులను కక్షిదారులు న్యాయవాదుల ద్వారా వచ్చి పరిష్కరించుకోవచ్చు అన్నారు.

రాష్ట్రంలో సువర్ణపాలన : ఎమ్మెల్యే బడేటి

టీడీపీ తీర్థం పుచ్చుకున్న ఐదుగురు వైసీపీ కార్పొరేటర్లు

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : రాష్ట్రంలో గౌరవ ప్రదమైన రాజకీయం, అభివృద్ధితో కూడిన ఆంధ్ర ప్రదేశ్ స్థాపనే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సువర్ణ పాలనను అందిస్తున్నారని

ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. నియోజకవర్గంలో పార్టీలో చేరుతున్న కొత్త నేతలను కలుపుకొని అందరూ సమిష్టిగా నియోజకవర్గ అభివృద్ధికి ఐకమత్యంతో కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఏలూరు పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి సమక్షంలో ఏలూరు కార్పొరేషన్‌కు చెందిన వైసిపి కార్పొరేటర్లు వంకదారు ప్రవీణ్ కుమార్, దారపు అనూష, కలవకొల్లు సాంబ, అర్జి సత్యవతి, జనపరెడ్డి కనక శ్రీ రాజేశ్వరి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే చంటి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ చోడే వెంకటరత్నం, కో - ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, టిడిపి నాయకులు పెద్దిబోయిన శివప్రసాద్, ఎమ్మార్డీ బలరాం, బొద్దాని శ్రీనివాస్, రెడ్డి నాగరాజు, మంచెం మైబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యాభ్యాసానికి వైకల్యం ఆటంకం కాకూడదు

విశాలాంధ్ర-ఆగిరిపల్లి: పుట్టుకతో, ప్రమాదంలో గానీ శరీర అవయవాలు పోగొట్టుకున్న దివ్యాంగులు కృత్రిమ అవయవాలు అమర్చుకోవడం ద్వారా స్వయం శక్తిని సాధించి విద్యను కొనసాగించి ఉన్నత స్థితికి ఎదగాలని సినీ హీరో ఆర్యన్ గౌరా (మై సాథియో ఫేమ్)

అన్నారు.మండలం లోని తోటపల్లి లో గల హీల్ కృత్రిమ అవయవ కేంద్రంలో ప్రముఖ సంఘ సేవకులు భోగిరెడ్డి ప్రియాంక,డా. కాకరాల నాగ బిందుశ్రీ (అమెరికా),సినీ హీరో ఆర్యన్ గౌరా అందచేసిన ఆర్థిక సహకారంతో తెలంగాణ రాష్ట్రం, భద్రాచలంకు చెందిన కారం. మానస,తీగల హారిక,వరంగల్ కు చెందిన కర్రి స్వాతి, తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి కి చెందిన వీర్ని దీప్తిశ్రీ లకు కృత్రిమ కాళ్ళను అందచేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులకు వైకల్యం ఏమాత్రం ఆటంకం కాకూడదన్నారు. ఈ కార్యక్రమంలో హీల్ సి.ఈ.ఓ. కూరపాటి అజయ్ కుమార్,ఢిల్లీ కి చెందిన ప్రొఫెసర్ డా. పి. ఎల్.ఎన్. రాజు, వల్లూరి రాజ్యలక్ష్మి, అరవపల్లి సుగుణ, గౌరా జ్యోతి కుమారి, సీనియర్ టెక్నీషియన్ కె. చిన్నా కృత్రిమ అవయవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా మెంటే

విశాలాంధ్ర -భీమవరం: టీడీపీ రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి పుట్టినరోజును పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం మార్కెట్ అన్నా క్యాంటీన్ వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు కేక్ కట్ చేసి మాట్లాడుతూ ఎవరికి ఏకష్టం వచ్చినా తానున్నానంటూ కార్యకర్తలకు అండగా

నిలబడే మొదటి వ్యక్తి మెంటే పార్థసారథి అని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టిడిపి నాయకులు గంటా త్రిమూర్తులు, అంగర వెంకటేశ్వరవు అధ్వర్యంలో పేదలకు అన్నదానం నిర్వహించారు.

మండల స్థాయి ఆటలు పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర- నూజివీడు :స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నూజివీడు మండల స్థాయి ఆటల పోటీలు శుక్రవారం నూజివీడు ఎస్ ఆర్ ఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రారంభమయ్యాయి.ఈ పోటీలను మండల విద్యాశాఖ అధికారి జమలయ్య, మున్సిపల్ కౌన్సిలర్ కందుల సత్యనారాయణ, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయిని పద్మ, పాఠశాల కమిటీ చైర్మన్ లక్ష్మి పాల్గొని ప్రారంభించారు. తొలిరోజు బాలుర విభాగంలో అండర్ 14, అండర్ 16 కోకో, కబడ్డీ, వాలీబాల్,బ్యాడ్మింటన్, చెస్ సెలక్షన్ నిర్వహించారు.

ఏచూరి మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటు

విశాలాంధ్ర-చింతలపూడి: సీతారాం ఏచూరి మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటని సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య అన్నారు. శనివారం స్థానిక సిపిఐ పట్టణ కార్యాలయంలో ఏచూరి సంతాప సభ నిర్వ హించారు. గురవయ్య మాట్లాడుతూ సీతారాం ఏచూరి విద్యార్థి నాయకుడిగానే ఉద్యమ ప్రస్థానం ప్రారంభించి అఖిలభారత సిపిఎం కార్యదర్శి స్థాయికి ఎదిగారన్నారు. రాజ్యసభలో అధికారపక్షాన్ని ఆయన వాగ్ధాటితో ప్రశ్నించే వారని పేర్కొన్నారు. సంతాప సభలో సీనియర్ నాయకులు జంగా రామ చంద్రారెడ్డి, మండల సహాయ కార్యదర్శి పుల్లూరు సోమశేఖర్, తొర్లపాటి బాబు, గంధం అంజమ్మ, ఎస్. కె.మస్తాన్, గట్టు వెంకటేశ్వర రావు, మావూరి సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం పట్టణ కమిటీ నివాళి : సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి సిపిఐ తాడేపల్లిగూడెం పట్టణ కమిటీ ఘన నివాళు లర్పించింది.సిపిఐ పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు ఈ సందర్భంగా మాట్లా డుతూ సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుంచి అంచెలంచెలుగా ఎదిగి జాతీయ కార్యదర్శిగా కొనసాగుతున్నారన్నారు. ఏచూరి మృతి ప్రజా వామపక్ష ఉద్యమాలకు తీరని లోటన్నారు. వద్దాది మేరీ, నిమ్మకాయల కుమార్, దాస్యం రాము, ఎం.నాగలక్ష్మి ,అల్లం నరేంద్ర, కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మీరిపో జాన్రాజు, భోగిళ్ల రాంబాబు నివాళులర్పించారు.

కొయ్యలగూడెం మండల సమితి సంతాపం : ఏచూరి సీతారాం మృతి బాధాకరమని సిపిఐ మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు, సహాయక కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు అన్నారు. కార్మిక ఉద్యమాలకు ఏచూరి మృతి తీరని లోటు అన్నారు.

సీపీఐ తణుకు పట్టణ సమితి సంతాపం : సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటని సిపిఐ తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు, కోశాధికారి గుబ్బల వెంకటేశ్వరరావు, బండి సత్యనారా యణ, పుట్ట అమ్మిరాజు, పెండ్యాల దత్తాత్రేయ ప్రసాద్ , బొద్దాని కృష్ణ కిషోర్, కట్టుంగ శంకర్ ,నమ్మి రాజు, అత్తిలి శ్రీను, కొమ్మెత్తుల రవి లు శుక్రవారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. సీతారాం ఏచూరి చేసిన పోరా టాలు అందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. ఆయన లేని లోటు వామపక్ష ఉద్యమాలకు తీరని లోటు అన్నారు. ఏచూరి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఏపీఎన్జీవో అసోసియేషన్ నివాళులు : సీపీఎం ప్రధాన కార్యదర్శి, కమ్యూనిస్టు దిగ్గజం కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం యావత్తు కార్మిక, అసంఘటిత కార్మిక వర్గానికి తీరని లోటని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఏపీఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షులు చోడగిరి శ్రీనివాస్, కార్యదర్శి నెరుసు రామారావు అన్నారు. కార్మికుల లోకానికి సీతారాం ఏచూరి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. సీతారాం మృతికి ఉద్యోగ వర్గాల తరపున సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. భారత దేశం ఒక ఉత్తమ లక్షణాలు, సేవ, పోరాట పటిమ కలిగిన నాయకుడిని కోల్పోయిందని అన్నారు.

కామవరపుకోట సిపిఐ మండల శాఖ సంతాపం : సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి సిపిఐ కామవరపుకోట మండల కార్యదర్శి టీవీఎస్ రాజు, సహాయ కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు ప్రగాఢ సంతాపం తెలిపారు. రాజ్యసభ సభ్యునిగా పాలక పక్షానికి సీతారాం మాటల తూటాలకు పాలకపక్షాలకు రాజ్యసభలో చెమటలు పట్టించేవారని అన్నారు. మండల సిపిఐ నాయకులు, ఏఐటీయూసీ నాయకులు, ప్రజానాట్య మండలి సభ్యులు, ముఠా వర్కర్స్ యూనియన్ సభ్యులు సీతారాం ఏచూరి మృతికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

మాంటిస్సోరీస్ విద్యార్థినికి రూ.1 లక్ష బహుమతి

విశాలాంధ్ర - పాలకొల్లు : ఆగష్టు నెలలో మహా న్యూస్ నిర్వహించిన 'మేము సైతం, 'జయహో భారత్' పోటీలో ఉల్లంపర్రు మాంటిస్సోరీస్ విద్యార్థిని హిమ శ్రీ వర్ష ఉభయ తెలుగు రాష్ట్రాలలో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానములో నిలిచి, రూ.1 లక్ష బహుమతిని గెలుపొందింది. ఈ బహుమతి ప్రధానోత్సవ సభకు, ముఖ్య అతిధిగా పశ్చిమ గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా రూ 1లక్ష రూపాయల బహుమతిని రాష్ట్రస్థాయిలో విజేతగా నిలిచిన విద్యార్థినికి అందచేసారు. ఈ సందర్భంగా టి.రాహల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి 12 వేలమందికి పైగా పోటీపడగా అందులో ఉల్లంపర్రు మాంటిస్సోరీస్ విద్యార్థిని హిమ శ్రీ వర్ష రాష్ట్ర స్థాయిలో బహుమతి సాదించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

వరద బాధితులకు రైతుల విరాళం

విశాలాంధ్ర -పెదవేగి : వరద సహాయక చర్యల నిమిత్తం స్వచ్ఛందంగా తరలి వచ్చి విరాళాలు అందిస్తున్న ప్రతి ఒక్కరినీ ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ని పలువురు కూటమి నాయకులు, అధికారులు, ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందించారు. పెదపాడు మండలం సత్యవోలు గ్రామానికి చెందిన రైతులు , ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ను క్యాంపు కార్యాలయంలో కలిసి వరద సహాయక చర్యల నిమిత్తం రూ.50 వేల రూపాయల విరాళాన్ని అందచేసారు. ఈకార్యక్రమంలో మండల పార్టీల అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు), లావేటి శ్రీనివాస్, బొప్పన సుధ తదితరులు పాల్గొన్నారు.

ఒరిజినల్ సర్టిఫికెట్ పోయినది

ఏలూరు జిల్లా పోలవరం మండలం ఇటుకలకోట పంచాయితీకి చెందిన **బుక్కా అవినాష్, తండ్రి అర్జున్ రావు** అనే వారివి **5-7-2024 తేదీన** ఇంటర్‌కి చెందిన మార్క్‌లిస్టు రి.నెం.**1704232383, మార్చి 2017,** శశి జూనియర్ కాలేజీ సంబంధించిన సర్టిఫికెట్ ఇటుకల కోట నుండి జిరాక్స్ నిమిత్తం పోలవరం వెళ్తుండగా మార్గంమధ్యలో పడిపోయినవి. ఎవరికైనా దొరికితే ఈ నెంబరును సంప్రదించగలరు.

సెల్ : 9666813681

ఏఎంసీ మాజీ చైర్మన్ అశోక్ మృతి

విశాలాంధ్ర-కామవరపుకోట: చింతలపూడి మాజీ ఏఎంసీ చైర్మన్- కేవీపీ రామచంద్రరావు బావమరిది, వైసీపీ నాయకులు మేడవరపు అశోక్ శ్రీనివాస్ బ్రెయిన్ స్ట్రోక్ తో గత కొద్ది రోజులుగా విశాఖపట్నం కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం విదితమే. చికిత్స పొందుతూ శుక్రవారం ఆసుపత్రిలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.అశోక్ మృతదేహాన్ని ప్రత్యేక అంబులెన్స్ లో ఆయన స్వగ్రామమైన కామవరపుకోట మండలం కళ్ళచెరువు గ్రామానికి తీసుకువచ్చారు. మృతదేహం తడికలపూడి చేరుకునేసరికి వేలాదిమంది వైసిపి నాయకులు,అభిమానులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి తడికలపూడి నుండి కళ్ళచెరువుకు భారీ ర్యాలీతో తీసుకువెళ్లారు అన్ని పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు,అధికారులు, అభిమానులు, గ్రామస్తులు సందర్శించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

వరద బాధితులకు మానవతా విరాళం

విశాలాంధ్ర-ఏలూరు: వరద బాధితులను ఆదుకునేందుకు మానవతా దృక్పధంతో చేయూత నందిస్తున్న ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అభినందించారు.స్థానిక కలెక్టరేట్ లో శుక్రవారం ఏలూరు

శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వికి జిల్లా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు వరద బాధితుల సహాయార్థం రూ. 1లక్ష చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా అధ్యక్షులు దేవినేని భాస్కరరావు, కార్యదర్శి పి. దేవరత్నాకరరావు, ఆడిటింగ్ కమిటీ డైరెక్టర్ కడియాల కృష్ణారావు, డెవలప్ మెంట్ కమిటీ చైర్మన్ మేతర అజేయ్ బాబు,ఏలూరు విభాగం చైర్మన్ అడుసుమిల్లి నిర్మల, డైరెక్టర్ యం.కుమార్, కోశాధికారి అల్లూరి మోహిని, సంయుక్త కార్యదర్శి పైడి కస్తూరిబాయి, పూర్వ కార్యనిర్వాహక సభ్యులు మానేపల్లి రామారావు ఉన్నారు.

జీవో 85 రద్దు చేయాలని వైద్య సిబ్బంది ఆందోళన

విశాలాంధ్ర-టి నరసాపురం: జీఓ నెంబర్ 85 రద్దు చేయాలని కోరుతూ మండలంలోని బొర్రంపాలెం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద శుక్రవారం వైద్య సిబ్బంది ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యురాలు

ఎస్‌కె ఇమాంబి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 85 ఇవ్వడం దారుణమన్నారు. జీవోతో వైద్యాధికారులుగా పనిచేస్తున్న వైద్యులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఇంతకాలం చేసిన సర్వీస్ ఉపయోగం లేకుండా పోయిందన్నారు. అర్థాంతరంగా జీవోలు మార్చడం వల్ల వైద్య వృత్తికి తమ ప్రగతికి అన్యాయం జరుగుతుందన్నారు. జీవో నెంబర్ 85 రద్దు చేసి వైద్య సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో డాక్టర్ ఎంఎ ఆంజనేయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీ

విశాలాంధ్ర - వేలేరుపాడు : మండలంలోని రుద్రంకోట వరద బాధితులకు కూటమి నాయకులు, అధికారులు కలిసి శుక్రవారం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ముంపుకు గురైన కుటుంబాలకు 25 కేజీల బియ్యం, పామాయిల్, పంచదార, కంది పప్పు, టమాటా,ఉల్లిపాయలు, బంగాళా దుంపలు తదితర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో రుద్రంకోట కూటమి నాయకులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకుంటాం

ఎమ్మెల్యే చిన రాజప్ప

విశాలాంధ్ర - పెద్దాపురం : వరద ముంపు వల్ల నష్ట పోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. మండలంలోని కట్టమూరు, జె తిమ్మాపురం గ్రామాల్లో శుక్రవారం వరద ముంపు గురైన పంట పొలాలను ఆయన వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిన రాజప్ప మాట్లాడుతూ ఎకరానికి పది వేల రూపాయలు నష్ట పరిహారాన్ని ప్రభుత్వం ప్రకటించిందని, పంట నాశనమైన ప్రతీ రైతుకు నష్ట పరిహారం అందేలా చర్యలు చేపడతామ న్నారు. రైతులు అధైర్య పడాల్సిన పనిలేదని, త్వరలోనే రైతులకు నష్ట పరిహారం అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్యే చిన రాజప్ప అన్నారు. వ్యవసాయ శాఖాధికారి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ రైతులు ఎకరానికి పది కేజీల యూరియా, 20 కేజీల ఫాటాస్ బూస్టర్ దోస్తా పొలాల్లో చల్లుకోవలన్నారు. పంట నష్ట పరిహారం గుర్తింపుకై ప్రతీ రైతు తమ ఆధార్ కార్డు, పొలం పాస్బుక్, బ్యాంక్ ఎకౌంట్ జిరాక్సు ఆర్బికే వద్దకు తీసుకుని వచ్చి 14వ తేదీలోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఏఓ సంజయ్ కుమార్ కోరారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామ రైతులతో సమావేశమై వారి సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖాధికారి సుజాత, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, గుడా మాజీ డైరెక్టర్ ఎలిశెట్టి నాని, గ్రామ సర్పంచ్ దిమ్మల పుష్పరత్నం, ఏలేటి సుబ్బారావు, ఏలేటి సత్తిబాబు, రామకృష్ణ, మేడిది శ్రీనివాస్, అడపా గంగాధర్ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలి

విశాలాంధ్ర - పిఠాపురం : కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో ఉన్న సాంఘిక సంక్షేమ హాస్టళ్లను శుక్ర వారం సిపిఐ నాయకుడు సాకా రామకృష్ణ సంద ర్శించి విద్యార్థులను హాస్టళ్ళలో వసతులు ఫుడ్ గురించి అడిగి తెలుసు కున్నారు. అనంతరం పాత్రికేయులతో రామకృష్ణ మాట్లాడుతూ ఇటీవల కాలంలో హాస్టల్స్‌లో ఫుడ్ పాయిజన్ అవుతున్న కారణంగా సాంఘిక సంక్షేమ హాస్టల్స్ గురుకుల హాస్టల్‌లో సందర్శిస్తున్నామని, ఈ కార్యక్రమం ద్వారా హాస్టల్లో మౌలిక సదుపాయాలు సన్నబియ్యంతో ఆహారం అందించాలని మెస్ చార్జీలులాంటి విద్యార్థులకు సంబంధించిన వాన్ని సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేసారు. వారంలో మూడు సార్లు పులావ్ పెడుతున్నా రైస్ నాణ్యత లేకపోవడంతో విద్యార్థులు తినలేక ఇబ్బందులకు గురైవుతు న్నారని, కూటమి ప్రభుత్వం అన్నా కేంటిన్ మీద పెట్టిన దృష్టి హాస్టల్స్ విద్యార్థులు మీద పెట్టడం లేదని సందర్భంగా విమర్శించారు. ఈ కూటమి ప్రభుత్వంలోనే గురుకులాలు హాస్టల్స్‌లో తరచు ఫుడ్ పోయిజిన్ అవుతుం దని దీనిమీద చర్యలు కురువెయ్యాలని ఆయన అన్నారు. ఫుట్ పాయిజన్ ఇలాగే కంటిన్యూ అయితే సిపిఐ పార్టీ తరుపున పోరాటం చేస్తామని ఆయన ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీరబాబు, గణపతి పాల్గొన్నారు.

వరద బాధితులకు విరాళం

విశాలాంధ్ర - కాకినాడ : ఏలేరు వరద ప్రభావిత ప్రాంతాలలో సహాయక చర్యల నిమిత్తం కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్‌కి వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్ కె లచ్చారావు రూ.1,26000ల చెక్‌ను శుక్రవారం ఆయన చాంబర్‌లో అంద జేశారు. ఈ సందర్భంగా "వికాస" ప్రాజెక్ట్ డైరెక్టర్ లచ్చారావు మాట్లాడుతూ తమ ద్వారా అనంతపురం జిల్లా శ్రీసిటీ కియా సైట్‌లో పని చేస్తున్న ఉద్యోగులు స్వచ్ఛందంగా వారి జీతాల నుండి ఈ విరాళాన్ని అందజేశారు.

వరద బాధితులకు వంక మల్లిబాబు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - రాజానగరం : ప్రకృతి విపత్తుతో అతలాకుత లమైన విజయవాడ వరద బాధితులకు బీసీ సంక్షేమ సంఘం తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు వంక మల్లిఖార్జున స్వామి (మల్లిబాబు) 50 వేలు ఆర్థిసాయం అంద జేశారు. రాజా నగరం మండలంలోని దివాన్ చెరువు గ్రామానికి చెందిన బీసీ సంక్షేమ సంఘం తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు వంక మల్లి ఖార్జునస్వామి 50 వేలు తన సొంత డబ్బులును బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు బ్యాంక్ ఖాతాకు శుక్రవారం జమ చేశారు. గ్రామానికి చెందిన పలువురు నాయకులు మాట్లాడుతూ వంక మల్లిబాబు తన తండ్రి వంక సూర్యనారాయణ వలే ప్రతి ఒక్కరికీ అన్ని వేళల చేదోడు వాదోడుగా నిలవడం సంతోషకరమని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

వలిబాబా గ్రంధోత్సవానికి కనీస సౌకర్యాలు కల్పించాలి

విశాలాంధ్ర - అమలాపురం : ఈ నెల 15వ తేదీ నుండి 17వ తేదీ వరకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియో జకవర్గం కొత్తలంక గ్రామంలో ఉన్న వలిబాబా దర్గా వద్ద నిర్వహించనున్న గంధోత్సవానికి ఇతర జిల్లాల నుండే కాక ఇతర రాష్ట్రాల నుంచి అనేకమంది భక్తులు తరలి రానున్నారని వారికి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా మంచినీరు, పారిశుద్ధ్యం, మరుగుదొడ్లుపై ప్రత్యేక ఏర్పాట్లను చేయాలని జిల్లా టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ మీరాన్ షరీఫ్ శుక్రవారం అమలా పురంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు ఉరుసు, గంధోత్సవానికి ప్రత్యేక చర్యలను చేపట్టాలని వారు కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి ఎండి బషీర్, అమలాపురం నియోజకవర్గ టిడిపి మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి అమీర్, ముస్లిం నాయకులు హుస్సేన్ రాజా, ఎస్‌కే భాష, రాజోలు మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షేక్ ఇస్మాయిల్, టిడిపి జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ రాజా అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

సంతాన సాఫల్య కేంద్రాలకు అనుమతులు తప్పనిసరి

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : శుక్రవారం స్థానిక జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం, బొమ్మూరు నందు మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ చట్టం జిల్లా కమిటీ సమావేశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె.వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రుల సంతాన సాఫల్య కేంద్రాలు మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ చట్టం ధ్రువ పత్రములు, విధిగా ఎంటీపి అనుమతులు తప్పనిసరిగా పొంది ఉండాలన్నారు. అనుమతులు లేకుండా ప్రైవేట్ ఆస్పత్రుల్లో సంతాన సాఫల్య కేంద్రాలు నిర్వహి స్తున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎంటీపి అనుమతులు పొంది సంతాన సాఫల్య కేంద్రాలు నిర్వహిస్తున్న ఆసు పత్రులు విధిగా ప్రతినెల నిర్దేశించిన ఫార్మేట్‌లో నివేదికలను అందజేయాలని, ఆ నివేదికల ఆధా రంగా బ్రూణ హత్యలను పాల్పడిన వారిని గుర్తించాలని సూచించారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. సంధ్య, కమిటీ సభ్యులు గైనకాలజిస్టులు డా. టి.పద్మజ, సిహెచ్ శైలజ, ఎన్జీవో జి మానస, పంచాయతీరాజ్ నుంచి పి శశాంక పాల్గొన్నారు.

ప్రజా అవసరాలు తీర్చే విధంగా పనిచేయాలి

విశాలాంధ్ర - జగ్గంపేట : ప్రజా అవసరాలు తీర్చే విధంగా పంచాయితీ కార్మికులు పని చేయాలని టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు. శుక్రవారం స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట గ్రామ పంచాయితీ పరిధిలోని 4 సచివాలయాల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం 18 వార్డులకు సంబంధించిన పారిశుద్ధ్య, వాటర్ సప్లయ్, వాహనాల డ్రైవర్స్, విద్యుత్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి గ్రామంలో పారిశుధ్యం, మంచినీటి సరఫరా, వీధిలైట్లు, విద్యుత్ సమస్యలపై చర్చించారు. గ్రామ ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి ప్రతి ఒక్కరు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్‌వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, బచ్చల సుధీర్, వేములకొండ జోగారావు, చేలికాని హరిగోపాల్, రాయి సాయి, బోధ శివ, పంచాయితీ కార్యదర్శి రాజన్ రాజు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - గండేపల్లి : మండల కేంద్రమైన గండేపల్లి గ్రామం నందు శుక్రవారం టిడిపి నాయకులు సుంకవిల్లి రమేష్ స్వగృహంలో రాజమహేంద్రవరం గౌతమి నేత్రాలయం సీనియర్ వైద్యాధికారిణి సత్య హాస్పిటల్ సిబ్బంది వారిచే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌతమి నేత్రాలయం నుంచి ప్రత్యేక కంటి వైద్య సేవలు నిర్వహించడానికి రావడం జరిగిందని అన్నారు. అర్హులైన ప్రతి పేదవానికి సమగ్ర కంటి చికిత్స చేసి గౌతమి నేత్రాలయంచే ఉచితంగా కంటి ఆపరేషన్ చేయడం జరుగుతుంది అని అన్నారు. కొయ్యకండ, రెటీనా ఆపరేషన్లు, కార్నియా మార్పిడి, శుక్లములు, నీటికాసులు, మెల్లకన్ను హాస్పటల్ నందు అందుబాటులో గల నగదు రహిత వైద్య సేవలు అందించబడతాయన్నారు. చికిత్స అనంతరం అవసరమైన వారికి కళ్ళజోళ్ళు కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బొల్లం రెడ్డి రామకృష్ణ, పైలా వెంకన్న, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ

విశాలాంధ్ర - అనపర్తి : ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపో యిన బాధితులకు ప్రభుత్వం సకా లంలో స్పందించి సహకారం అం దించడం జరుగుతుందని పెద పూడి మండలంలో రెండు వేల ఎకరాలు ముంపుకు గురైన పంట నమోదు ప్రక్రియ మొదలైందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాల యంలో భారీ వర్షాలకు ఇల్లు కూలి నిరాశ్రయులైన కొల్లాపు వెంకటలక్ష్మి, దిగుమతి లక్ష్మి, సబ్బెళ్ళ మంగయ్యమ్మ, సత్తి విమలావతి, పలివెల సూరమ్మ కుటుంబాలకు 25 కేజీల చొప్పున బియ్యం, నిత్యావసర వస్తువులు ఎమ్మెల్యే నల్లమిల్లి అందచేశారు. మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), తహసిల్దార్ అనిల్ కుమార్ ఎంపీడీవో హిమ మహేశ్వరి, సర్పంచులు గొల్లు హేమ తులసి, గిరడా గంగాభవాని, కర్రి వెంకట రామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోరుకొండ గ్రామ సర్పంచ్ జనసేనలో చేరిక

విశాలాంధ్ర - సీతానగరం, రాజానగరం : కోరుకొండ గ్రామ సర్పంచ్ ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ సమక్షంలో శుక్రవారం జన సేన పార్టీలోకి చేరారు. రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండ లం కోరుకొండ గ్రామ సర్పంచ్ కర్రి లక్ష్మి సరోజ వీర గణేష్ జనసేన పార్టీలోకి చేరారు. దీనిలో భాగంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సర్పంచ్ దంపతులను సాదరంగా శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా హవానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి పదంలో ముందుకు నడిపించే విధానం నచ్చి ఎమ్మెల్యే బత్తుల బల రామకృష్ణ ఆధ్వర్యంలో కోరుకొండ జనసేన పార్టీ కార్యాలయం నందు జనసేన పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఏచూరి మృతి వామపక్ష ఉద్యమాలకు తీరని లోటు: సీపీఐ

విశాలాంధ్ర - ఆలమూరు : సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం వామపక్ష ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ ఆలమూరు మండలం శాఖ సంతాపం తెలియజేశారు. కార్యదర్శి కె రామకృష్ణ, వి శ్యామ్, జె ఏసురాజు, జి వెంకట్రావు, రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి కమ్యూనిస్టు ఉద్యమాలలో పాల్గొని తుది శ్వాస వరకు ప్రజా పోరాటాల్లో బ్రతికారన్నారు. ఒక గొప్ప నాయకుడిని కోల్పోవడం విచారకరం అని చింతిస్తూ ఆయన మృతి పట్ల సంతాపాన్ని, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.

19న రేలంగి విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : హాస్య నటచక్రవర్తి దివంగత రేలంగి వెంకటరామయ్య కాంస్య విగ్రహావిష్కరణ ఈ నెల 19వ తేదీన గోదావరి గట్టుపై జరగనుంది. ఈ మేరకు అందుకు సంబంధించిన ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయి. ఈ నేపధ్యంలో ఆ కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతూ నిర్వాహకులు జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్‌కు గురువారం ఆహ్వాన పత్రిక అందచేశారు. ఎస్పీని కలిసిన వారిలో కొండేటి భీమారావు, మార్గాని చంటిబాబు, అత్తిలి రాజు, ఒనుము శ్రీను, బొల్లా శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

వరద బాధితులకు ఆరువేల కేజీల బియ్యం అందజేత

విశాలాంధ్ర - దేవరపల్లి : గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం జనసేన పార్టీ నాయకులు, విజయవాడ వరదబారిన పడినటువంటి ప్రజలకు జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గం ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణరాజు పిలుపు మేరకు నల్లజర్ల మండలం జనసేన పార్టీ నాయకులు, గ్రామాల నాయకులు, 6000 కేజీలు బియ్యాన్ని సేకరించి దేవరపల్లి జనసేన పార్టీ కార్యాలయం నందు శుక్రవారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్లజర్ల మండలం జనసేన పార్టీ అధ్యక్షులు చొడసాని బాపిరాజు కవులూరి సత్తిబాబు, వరుణ్, హరిబాబు, ఉన్నమట్ల సత్య, ఏడుకొండలు, సుధీర్, సత్యనారాయణ రాజు, మంగా శ్రీను, సుబ్రహ్మణ్యం, సురేష్, వీర పండు, మంగ శివ, కలం అన్నవరం, వీర మహిళలు సౌజన్య, సెంథిల్, కుమారి జనసేన పార్టీ దేవరపల్లి మండల ఉపాధ్యక్షులు చప్పటి శివ నాగప్రసాద్, మాధవరపు వెంకటేశ్వరరావు, బ్యాంకు ప్రసాద్, పోలమాటి నాని, గంటా సురేష్, శివ, సుందర్ జన సైనికులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వరద ప్రాంతాల్లో నిత్యావసర సరుకుల పంపిణీ: జేసీ

విశాలాంధ్ర - సామర్లకోట : జిల్లాలో భారీ వర్షాలు, ఏలేరు ప్రాజెక్ట్ వరదల కారణంగా ముంపుకు గురైన ప్రాంతాలలో ప్రజలకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేసేందుకు సిద్ధం చేస్తున్న సామర్లకోటలోని ఏపీఎస్డబ్ల్యూసీ గోదాంను శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులతో కలిసి సందర్శించారు. వరద బాధితులకు అందించేందుకు ప్యాకింగ్ చేస్తున్న వస్తువుల నాణ్యత జేసీ ఈ సందర్భంగా పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జేసీ రాహుల్ మీనా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భారీ వర్షాలు, ఏలేరు వరద కారణంగా ముంపుకు గురైయ్యిన బాధిత ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 25కేజీల బియ్యం, పంచదార, కందిపప్పు, బంగాళా దుంపలు, ఉల్లిపాయలు కేజీ చొప్పున పిఠాపురం, గొల్లప్రోలు, యూ కొత్తపల్లి, తొండంగి, ఏలేశ్వరం మండలాల పరిధిలోని గ్రామాలకు ఈ సరుకులు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. సిద్ధం చేసిన వస్తువులు ఎప్పటికప్పుడు గ్రామాల వారీగా తరలించి, బాధిత ప్రజలకు అందించాలని జేసీ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఎంవీ ప్రసాద్, పౌరసరఫరాల సంస్థ డీఎం ఎం బాల సరస్వతి, టెక్నికల్ అసిస్టెంట్ విజయ్ రాజు, సామర్లకోట మండలం తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ సివిల్ సప్లయ్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : జాతీయ న్యాయసేవాధికార సంస్థ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో అన్ని కోర్టులలో 14న రెండవ శనివారం జాతీయ లోక్ అదాల త్ నిర్వహించబడునని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ గంధం సునీత శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

నిర్వహించే కోర్టులు: 1. రాజమహేంద్రవరం 2. అమలాపురం 3. కాకినాడ 4. పెద్దాపురం 5. పిఠాపురం 6. రామచంద్రపురం 7. రాజోలు 8. ఆలమూరు 9. తుని 10. ముమ్మిడివరం 11. కొత్తపేట 12. ప్రత్తిపాడు 13. అనపర్తి 14. రంపచోడవరం 15. అడ్డతీగల ఈ జాతీయ లోక్ అదాలత్ నందు, కోర్టులలో పెండింగ్ లో ఉన్న సివిల్ తగాదాలు, యాక్సిడెంట్ కేసులు, బ్యాంకు కేసులు రాజీపడ్డదగ్గ క్రిమినల్ కేసులు మరియు ప్రీ-లిటిగేషన్ కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరింపబడునని పేర్కొన్నారు. కావున కక్షిదారులు దరు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకుని జిల్లా వ్యాప్తంగా జరుగు జాతీయ లోక్ అదాలత్‌నకు 14న శనివారం ఉదయం 10 గంటల నుండి తమ కేసులను ఆయా కోర్టుల నందు పరిష్కరించు కొనవలసినదిగా ఆ ప్రకటనలో తెలియజేయడమైనది.

పారిశుధ్య కార్మికులకు చెత్త సేకరణ రిక్షాలు

విశాలాంధ్ర - కరప: కరప గ్రామ పంచాయతీ పరిధి లో ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ చేసేం దుకు పారిశుధ్య కార్మికులకు రిక్షాలను అందజేయటం జరిగిందని పంచాయతీ కార్యదర్శి వాసిరెడ్డి సునీల్‌కుమార్ పేర్కొన్నారు. ఈ రిక్షాలను కూటమి అభ్యర్థులు జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి భోగిరెడ్డి గంగాధర్, గ్రామ కమిటీ జనసేన ప్రెసిడెంట్ పేకేటి దుర్గాప్రసాద్, యాళ్ళ పండు గ్రామ సర్పంచ్ సాదే ఆశాజ్యోతి ఆధ్వర్యంలో ఈ రిక్షాలను అందించి ప్రారంభించారు. గంగాధర్ మాట్లాడుతూ పంచాయతీ యందు నిరుపయోగంగా ఉన్న రిక్షాలను రిపేర్ చేయించి కరపను క్లీన్ అండ్ గ్రీన్ గ్రామంగా తీర్చిదిద్దుతామని వీధుల్లో చెత్త వేయకుండా ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించి ఈ చెత్తను డంపింగ్ యార్డ్‌కి తరలించి చెత్త నుండి సంపద సృష్టిస్తామని పేర్కొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - చాగల్లు : తూర్పుగోదావరి జిల్లా, స్థానిక చాగల్లు మండల పరిషత్ కార్యాలయములో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. రాజమండ్రి నుండి విచ్చేసిన డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ క్రాంతిలాల్ మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం వలన శరీర దృఢత్వము సహకరించక తదుపరి వచ్చే సమస్యలు పుట్టే పిల్లలకు పోష్టిక విలువలు సరిగ్గా లేక శరీర లోపములు మనస్సు పరిపక్వత లేక వచ్చే సమస్యలు మొదలగు వాటిపై ప్రజలలో అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మెరికమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలని, ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే అధికారులు గుర్తించి తల్లితండ్రుల పైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం బేటి బచావో బేటి పడావో అనే నినాదం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీఓ నిర్మల కుమారి, మండల అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులు,వి.ఆర్.ఓ లు,మహిళా పోలీసులు, అంగనవాడి టీచర్లు పాల్గొన్నారు.

ఏచూరి మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

విశాలాంధ్ర - సామర్లకోట : సిపిఎం జాతీయ నాయకులు కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతికి సామర్లకోట భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. సిపిఐ పార్టీ సెక్రెటరీ పెదిరెడ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సంతాప సభలో మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి కమ్యూనిస్టు పార్టీలో అనేక ఉద్యమాలు చేశారని, విద్యార్థి సంఘం నాయకుడిగా పని చేశారని, రెండుసార్లు రాజ్యసభకు ఎంపిక సభలో అనేక ప్రజా సమస్యలపై మాట్లాడారని, ఇటువంటి నాయకుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. అర్జున్ రావు, మడగల రమణ, సప్ప సూరిబాబు, అడపా చిట్టిబాబు, ఎలిశెట్టి రామదాసు, కార్మికులు, కార్మిక సంఘ నాయకులు పాల్గొని సంతాపం వ్యక్తం చేశారు.

విశాలాంధ్ర - పెద్దాపురంలో : సిపిఎం అఖిల భారత కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం తీరనిలోటని సిపిఎం జిల్లా నాయకులు దువ్వా శేషబాబ్జి అన్నారు. సిపిఎం పెద్దాపురం మండల కమిటీ ఆధ్వర్యంలో యాసలపు సూర్యారావు భవనంలో సిపిఎం మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు అధ్యక్షతన సీతారాం ఏచూరి సంస్మరణ సభ జరిగింది. సభ ప్రారంభం ముందుగా ఏచూరి చిత్రపటానికి దువ్వా శేషబాబ్జి, కరణం ప్రసాదరావు పూలమాల వేసారు. విద్యార్థి దశలోనే కమ్యూనిస్టుగా మారి ప్రజా ఉద్యమాలవైపు అడుగుపెట్టారన్నారు. సీతారాం ఏచూరి ఆశయాలను మనందరం ముందుకు తీసుకువెళ్ళాలని విజ్ఞప్తి చేసారు. సిపిఎం నాయకులు సిరిపురపు శ్రీనివాస్, కేదారి నాగు, కరణం ప్రసాదరావు, డి సత్యనారాయణ, బాలం శ్రీనివాస్, కరణం గోవిందు, డి కృష్ణ, గడిగట్ల సత్తిబాబు, సిఐటియు నాయకులు డి బేబి, నాగమణి, పద్మ, వరలక్ష్మి, సావిత్రి, మరిడియ్య పాల్గొన్నారు.

విశాలాంధ్ర - రాజోలులో : సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం దేశ రాజకీయాలకు తీరని లోటని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పీతల రామచంద్రరావు తెలిపారు. శుక్రవారం రాజోలు అంబేద్కర్ భవనంలో ఏచూరి చిత్రపటానికి సీనియర్ నాయకులు రామచంద్రరావు పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. రామచంద్రరావు మాట్లాడుతూ ఏచూరి విద్యార్థి దశ నుంచే వామపక్ష సంఘాలలో చురుకుగా పని చేసినట్లు తెలిపారు. రాజోలు సిపిఎం శాఖ కార్యదర్శి బుంగ సత్యనారాయణ, మలికిపురం శాఖ కార్యదర్శి చెవ్వాకుల సూర్యప్రకాశరావు, తాడి శ్రీరామ్మూర్తి, బళ్ల పర్వతాలు, పీతల రాజశేఖర్ పలువురు ఉన్నారు.

విశాలాంధ్ర - కొవ్వూరులో : సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి గొప్ప మేధావి అని ఆయన మరణం వామపక్ష ఉద్యమానికి యావత్ భారతదేశానికి తీరనిలోటని సిపిఎం తూర్పుగోదావరి జిల్లా కమిటీ సభ్యులు ఎం.సుందర్ బాబు అన్నారు. శుక్రవారం స్థానిక కొవ్వూరు కార్యాలయం నందు ఏచూరి సంతాప కరిమింజి కనకారావు అధ్యక్షతన సభ జరిగింది. ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎం.సుందర బాబు మాట్లాడుతూ ఏచూరి ఆశయం సాధనకు కృషి చేయడమే నిజమైన నివాళి అని అన్నారు. కరిమింజి కనకారావు, సాజి పల్లిపెంటయ్య, పలక అప్పారావు, పి.చిన్నబాబు, నాగభూషణం, మాసవరపు అప్పలనాయుడు తదితరులు సంతాప సభలో పాల్గొన్నారు.

విశాలాంధ్ర-దేవరపల్లిలో : పీడిత ప్రజల పక్షాన నిరంతర ఉద్యమాలు నిర్వహించటమే సీతారాం ఏచూరికి ఘన నివాళి అని సిపిఎం సీనియర్ నాయకుడు ఉండవల్లి కృష్ణారావు అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కే రత్నాజీ అధ్యక్షతన దేవరపల్లి కడియాలమ్మ గుడి వద్ద సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభ నిర్వహించారు. ఉండవలెర కృష్ణారావు మాట్లాడుతూ ఏచూరి మరణం కేవలం వామపక్షాలకి తీరని లోటన్నారు. ప్రగతిశీల కార్మిక సంఘం నాయకులు ఎస్కే మస్తాన్ ఏఐఎఫ్‌టీ యు న్యూ నాయకులు కే పెంటయ్య ఐఎఫ్టియు నాయకులు కే నాగేశ్వరరావు కాంగ్రెస్ నాయకులు చాపల వెంకటేశ్వరరావు, పిన్నమనేని సత్యనారాయణ ఆచంట సుభాష్ చంద్రబోస్ విశ్రాంత ఉపాధ్యాయులు పప్పు రామారావు మాస్టారు వెలమటి సత్యనారాయణ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు అయినపర్తి శ్రీనివాసరావు సిఐటియు నాయకులు ఎస్ భగత్ నల్లజర్ల శ్రీనివాసు కే దేవి సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

విశాలాంధ్ర- దేవరపల్లి : ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడల్లో కూడా మంచి పట్టు సాధించి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని దేవరపల్లి ఎంపీపీ కేవీకే దుర్గారావు పేర్కొన్నారు. దేవరపల్లి అంబటి సత్యనారాయణరావు జిల్లా పరిషత్ హైస్కూల్లో శుక్రవారం అండర్ 14 17 స్కూల్ ఫెడరేషన్ మండల స్థాయి పోటీలను ఆయన ప్రారంభించారు. ఎంపీపీ కెవికె దుర్గారావు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలలో విద్యకు క్రీడలకు మంచి సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి క్రీడల్లో రాణించాలని క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అనేక రాయితీలు ప్రభుత్వం కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి క్రీడల పట్ల అవగాహన కలిగి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. వైస్ ఎంపీపీ సాది సుబ్బారావు జడ్పిటిసి పొట్టి స్వర్ణలత హైస్కూల్ హెచ్ఎం బి.శ్రీలక్ష్మి రామన్నపాలెం హైస్కూల్ హెచ్ఎం పేరం రవీంద్ర పిఈటి ఓరుగంటి రామకృష్ణంరాజు తెలుగుదేశం నాయకులు సుంకర దుర్గారావు ఉప్పులూరి రామారావు వైసీపీ నేతలు కామిశెట్టి దుర్గారావు జనసేన నేత మాధవరపు వెంకటేశ్వరరావు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సబ్ సెంటర్‌కి దాతలు మందుల వితరణ

విశాలాంధ్ర - సీతానగరం: మిర్తిపాడు గ్రామ పంచాయితీ పరిధిలో వైద్య ఆరోగ్య సబ్ సెంటర్‌కి కొంతమంది మంది దాతలు మందులు వితరణ చేశారు అని మండల వైద్య అధికారి డాక్టర్ చైతన్య అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చైతన్య మాట్లాడుతూ మిర్తిపాడు గ్రామానికి చెందిన సర్పంచ్ సత్యవేణి, వకలపూడి రామకృష్ణ, నిమ్మలపూడి గిరి అను వారు ఇదే గ్రామంలో సబ్ సెంటర్‌కు ఉచితంగా మందులను వితరణ చేశారన్నారు. దీనివల్ల గ్రామంలో ఉన్న పేద ప్రజలకు చాలా ఉపయోగం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ఆదిత్య పోలీ వేద 2కె.24 ఘనంగా ప్రారంభం

విశాలాంధ్ర - గండేపల్లి : ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాలలో రాష్ట్ర స్థాయి టెక్ ఫెస్ట్ పోలీ వేద 2కె 24 శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముందుగా ఆదిత్య పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ఎస్‌టివిఎస్ కుమార్ ఇంజినీర్స్ డే సందర్భంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటాన్ని పూలమాలతో అలంకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీఎస్ఎన్ఎల్ కాకినాడ సబ్ డివిజనల్ ఇంజనీర్ కె.సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్ట్ వినూత్నంగా వున్నాయన్నారు. గౌరవ అతిథిగా వచ్చిన ఒఎన్‌జిసి రాజమండ్రి సైంటిఫిక్ అసిస్టెంట్ అంబేద్కర్, మాట్లాడుతూ సాంకేతికత, సృజనాత్మకత మేళవింపయిన ఈ పోలీ వేద టెక్ ఫెస్ట్ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్. ఎస్‌టివిఎస్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి వున్న సృజనాత్మక ఆలోచనలు కార్యరూపంలోకి తెచ్చి తద్వారా నూతన ఆవిష్కరణలకు దోహదపడేలా ఈ పోలీ వేద మంచి వేదిక అవుతుంది అన్నారు. ఈ సమావేశంలో డీన్ ఎవి మాధవరావు, అసోసియేట్ డీన్ పి శ్రీనివాస్ ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు.

జడ్పీ ఇన్‌చార్జ్ సీఈవోగా పాఠంశెట్టి బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - కాకినాడ : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ ఇంచార్జ్ ముఖ్య కార్యనిర్వహణ అధికారిగా (సీఇఓ) పాఠంశెట్టి నారాయణమూర్తి బాధ్యతలు స్వీకరించారు. నారాయణమూర్తి కాకినాడ డివిజనల్ డిఎల్డిఓ విధులు నిర్వహిస్తూ ఇన్చార్జ్ సీఈవోగా అదనపు బాధ్యతలు తీసుకున్నారు. ఇంతవరకు సీఈఓగా పనిచేసిన ఏ శ్రీరామచంద్రమూర్తి ఎన్నికల నిర్వహణ విధుల్లో భాగంగా కాకినాడకు వచ్చారు. తిరిగి తన మాతృశాఖ రెవెన్యూలో జిఏడీకి నివేదిక ఇవ్వాలని ఆదేశాలందాయి. సీఈవోగా బాధ్యతలు చేపట్టిన నారాయణమూర్తి, జిల్లా పరిషత్ చైర్మన్ వి.వేణుగోపాలరావుని జడ్పీలోని ఆయన ఛాంబర్లో మర్యాద పూర్వకంగా కలిశారు.

పిల్లలకు ఆల్‌బెండజోల్ మాత్రలు వేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర - కాకినాడ : ఈ నెల 17వ తేదీన జాతీయ నులిపురుగుల నివారణ దినం సందర్భంగా ద్వారా 19 ఏళ్ల లోపు పిల్లలు అందరూ ఆల్ బెండజోల్ మాత్రలు తప్పక వేసుకనేలా అన్ని శాఖల సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా ముమ్మర పంపిణీ కార్యక్రమం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కోర్టు హాలులో రాష్ట్రీయ బాల స్వాస్థా కార్యక్రమం క్రింద ఈనెల 17న జరిగే జాతీయ నులిపురుగుల నివారణ దినం నిర్వహణ కార్యాచరణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధ్యక్షతన జరిగింది. ఆయన మాట్లాడుతూ బాలబాలికలలో రక్తహీనతకు ప్రధానంగా జీర్ణవ్యవస్థలో చేరిన నులి పురుగులు కారణమౌతున్నాయని, వీటిని అరికట్టేం దుకు ఏటా జాతీయ నులిపురుగుల నివారణ దినాన్ని ఉద్యమ స్థాయిలో నిర్వహించడం జరుగుతోందన్నారు. జిల్లాలో 1986 అంగన్‌వాడీ కేంద్రాలు, అన్ని యాజమాన్యాల క్రింద గల 1864 పాఠశాలలు, 125 జూనియర్ కాలేజీలు, 55 డిగ్రీ కళాశాలలు, 39 సాంకేతిక విద్యా సంస్థలలతో పాటు బడిలో నమోదు కాని బాలలు, వెరసి 1 నుండి 19 వయస్సు కలిగిన సుమారు 4,73,859 మంది బాలబాలికలందరికీ ఈ నెల 17వ తేదీన నిర్దేశిత మోతాదు, విధానం ప్రకారం అల్‌బెండజాల్ మాత్రలు తప్పనిసరిగా వేయాలన్నారు. ఆరోగ్యవంతమైన భావి పౌరులను దేశానికి అందించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని, అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ఆరోగ్య సిబ్బంది సమిష్టిగా జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంపై వైద్య ఆరోగ్యశాఖ ప్రచురించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. అడిషనల్ డిఎంహెచ్ఓ డా ఆర్ రమేష్, ఎంహెచ్ఓ డా.డి పృథ్వీరాజ్, జిజిహెచ్ ఆర్ఎంఓ డా. అనిత, ఐసిడిఎస్ పిడి కె.ప్రవీణ, పాఠశాల, కళాశాల, సాంకేతిక విద్యాశాఖల అధికారులు, మున్సిపల్, పంచాయితీరాజ్, డిఆర్డిఏ, సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనం భక్తిశ్రద్దలతో జరుపుకోవాలి

విశాలాంధ్ర - రాజోలు : ఈ నెల 16వ తేదీన రాజోలు పుష్కరాల రేవు వద్ద నిర్వహించనున్న వినాయక నిమజ్జనం భక్తిశ్రద్దలతో జరుపుకోవాలని రాజోలు తహశీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో బాలాజీ కోరారు. శుక్రవారం రాజోలు తహశీల్దార్ కార్యాలయం నందు వినాయక నిమజ్జనం కోసం అధికారులు కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి పలు విషయాలు చర్చించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిమజ్జనం కార్యక్రమం నిర్వహించాలని పోలీసు అధికారులను కోరారు. అనంతరం నాలుగు మండలాల నుండి వినాయక నిమజ్జనం కోసం వచ్చే విగ్రహాల వాహనాల పార్కింగ్ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాజోలు సిఐ సతీష్, ఎస్ఐ రాజేష్ కుమార్, నిమజ్జనం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

18న ఎస్‌వీఆర్ డిగ్రీ కళాశాల జాబ్ మేళా

విశాలాంధ్ర - నిడదవోలు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు జిల్లా ఉపాధి సంస్థ ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లాలోని నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు నిడదవోలు నియోజకవర్గంలోని ఎస్‌వీఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఈనెల 18న జాబ్‌మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి సంస్థ అధికారి హరీష్ చంద్ర ప్రసాద్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎం.కొండలరావు సంయుక్తంగా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో ప్రముఖ కంపనీలు (అరబిందో ఫార్మా, వే2న్యూస్, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్, రేస్ డైరెక్ట్ సర్వీస్, కంపెనీలు) హాజరుకానున్నాయని తెలిపారు. ఈ కంపెనీల్లో వివిధ ఉద్యోగాలలో పనిచేయడానికి ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, యంబిఎ, పూర్తి చేసిన 19 నుంచి 27 సంవత్సరాలలోపు వయస్సు గల వారు అర్హులని ఆయన వివరించారు. జాబ్ మేళాకు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి, తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https://forms.gle నందు తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయ్యి సదరు జాబ్ మేళాకు దరఖాస్తుతో పాటు ఆధార్, ఇతర సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో, సిద్ధపడి ఈనెల 18న బుధవారం ఉదయం 10 గంటలకు గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, నిడదవోలు వద్దకు రావాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కొండలరావు, జిల్లా ఉపాధి సంస్థ అధికారి హరీష్ చంద్ర ప్రసాద్, ఎస్‌వీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సపాల్ డా. జ్యోతి ఆ ప్రకటనలో తెలిపారు. వివరాలకు ఫోన్ నెంబర్లను 9676052454, 7396740041 సంప్రదించాలన్నారు.

యేచూరి సంతాప సభ

విశాలాంధ్ర - కాకినాడ : కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి, ప్రముఖ భారతదేశ రాజకీయ నాయకుడు, కమ్యూనిస్టు యోధుడు, భారత కమ్యూనిస్టు పార్టీ పొలిట్ బ్యూరో పార్లమెంటరీ వర్గపు నాయకుడు అయిన సీతారాం యేచూరి సెప్టెంబర్ 12వ తేదీన దివంగతులైన సందర్భంగా స్థానిక మహర్షి సాంబమూర్తి వికలాంగ బాలికల ఆశ్రమపాఠశాల ఆవరణలో శుక్రవారం 13వ తేదీన సంతాప సభ ఏర్పాటు చేయడం జరిగింది. మహర్షి సాంబమూర్తి వికలాంగ బాలికల ఆశ్రమ పాఠశాలను ఏడుగురు బాలికలతో ప్రారంభించినప్పుడు వీరి తల్లిదండ్రులైన ఎస్ఎస్ యేచూరి, కల్పకం కొంతకాలం కాకినాడలో గల తమ గృహాన్ని ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ సభలో సంస్థ ప్రెసిడెంట్ మరియు కరస్పాండెంట్ అయిన జవహర్ ఆలీ, ఉపాధ్యక్షులు సయ్యద్ సాలార్, ఇతర కార్యవర్గ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయినులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పేరు మార్పు

నేను వంకాయల వీర వెంకట సత్యనారాయణ (కొత్త పేరు) తండ్రి / కామరాజు, కాజులూరు గ్రామం, కాజులూరు మండలం, కాకినాడ జిల్లా. నేను నా పాత పేరు (వంకాయల వీరబాబు) అనే పేరు ను వంకాయల వీర వెంకట సత్యనారాయణ (కొత్త పేరు) గా మార్చుకున్నాను కాబట్టి నాకు సంబంధించిన పత్రాలు మరియు, సమాచారం గాని వంకాయల వీర వెంకట సత్యనారాయణ పేరు మీదుగా రావాల్సినది గా ప్రకటించుచున్నాను

ప్రకాష్‌నగర్ సీఐగా బాజీలాల్

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం ప్రకాష్‌నగర్ పోలీస్‌స్టేషన్ ఆఫీసర్ ఆర్.ఎస్.కె బాజీలాల్ నియమతులయ్యారు. శుక్రవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. గతంలో పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో సైబర్ సెల్ సోషల్ మీడియా విభాగంలో పనిచేసారు. ఆయన మాట్లాడుతూ గంజాయి అక్రమ రావాణా, బ్లేడ్ బ్యాచ్‌లపై ఉక్కుపాదం మోపుతామని అసాంఘిక శక్తులను నియంత్రించి ప్రజలకు నాయ్యం చేస్తామన్నారు.

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఏ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర. సిఐఎన్ సం. : యు65922ఎంహెచ్2005పిఎల్‌సి272501

సెక్యూరిటైజేషన్ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు

వీహెచ్ఎఫ్‌సిఎల్ నుండి పొందిన పరపతి సౌకర్యాల యొక్క వడ్డీని చెల్లించడంలో మరియు అసలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. అందుచేత సదరు పరపతి సౌకర్యాలు నిరర్థక ఆస్తులుగా మారాయని వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ముంబైలోని దాని ప్రధాన కార్యాలయం ద్వారా ఈ క్రింది రుణగ్రహీతలు / హామీదారులు / తనఖాదారులకు నోటీసు జారీ చేయడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) కింద వారికి ఈ నోటీసులు జారీ చేయబడ్డాయి, అయితే అవి వారికి అందజేయబడక తిరిగి వచ్చినందున బహిరంగ నోటీసు మార్గంలో వారికి దీని గురించి తెలియజేయడమైనది.

రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు లోన్ ఎక్కౌంట్ నం.	సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి	తనఖాపెట్టబడిన ఆస్తి యొక్క వివరాలు
వినుకొండ సుబ్రహ్మణ్యం (రుణగ్రహీత), వినుకొండ రజని (సహ-రుణగ్రహీత) LP0000000148576	20-ఆగస్టు-24/ తదుపరి వడ్డీ మరియు దానిపై చార్జిలతో 14-ఆగస్టు-24 నాటికి రూ.1106066/-	ఆంధ్రప్రదేశ్-534225, అత్తిలి (ఎండిఎల్), అత్తిలి మండలం, గుమ్మంపాడు గ్రామ పంచాయతీ ఏరియా, గుమ్మంపాడు గ్రామం, ఆర్.ఎస్.నం.51/3, డి.నం.2-95/1, 69 చదరపు గజాలు లేదా 57.6 చదరపు మీటర్ల విస్తీర్ణం. హద్దులు: ఉత్తరం: పంచాయతీ సిమెంటు రోడ్డు, దక్షిణం: యెల్ల చల్లా రావుకు చెందిన స్థలం, తూర్పు: నాగేశ్వరరావుకు చెందిన భవనం, పడమర: ఉమ్మడి దారి

నోటీసు సర్వీసుకు ప్రత్యామ్నాయంగా ఈ చర్యలు తీసుకోబడును. ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజులలోపు మొత్తం బకాయిలు చెల్లించవలెనని పై రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులు (ఎక్కడైనా వర్తించే చోట)కు సూచించడమైనది. విఫలమైన పక్షంలో ఈ నోటీసు తేదీ నుంచి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి. దయచేసి పేర్కొన్న నోటీసు సెక్షన్ 13(13) ప్రకారం రుణగ్రహీతలకు/గ్యారంటీదారులకు/ తనఖా పెట్టిన ఆస్తిని విక్రయించరాదని/లీజుకు ఇవ్వకూడదని/బదిలీ చేయరాదని తెలియజేసిందని తెలియజేయండి. చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం పైన పేర్కొన్న తనఖాపెట్టిన ఆస్తిని విక్రయించరాదని/లీజుకు ఇవ్వకూడదని/బదిలీ చేయరాదని రుణగ్రహీతలకు/ హామీదారులకు/తనఖాదారులకు తెలియజేసినట్లు కూడా దయచేసి పేర్కొన్న నోటీసును భావించవలెను.

తేదీ: 14.09.2024
ప్రదేశము: పశ్చిమగోదావరి

అధీకృత అధికారి,
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన లిమిటెడ్

నాణ్యత పాటించకుంటే చర్యలు తప్పవు : ఎంపీ

విశాలాంధ్ర- నూజివీడు : నూజివీడు ట్రిపుల్ ఐటీ లో మెస్ కాంట్రాక్టర్లు వ్యవస్థలను మేనేజ్ చేస్తూ విద్యార్థులకు నాసిరకం భోజనం అందిస్తున్నారని ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ యాదవ్ మెస్ కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన నూజివీడు ట్రిపుల్ ఐటీని సందర్శించి మెస్‌ల నిర్వహణ, ఆహారం నాణ్యత తదితరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో కలిసి ట్రిపుల్ ఐటి మెస్‌లో భోజనం చేసి విద్యార్థుల నుంచి భోజనం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. నాణ్యత విషయంలో, మెస్ పరిశుభ్రత విషయంలో మెస్ నిర్వాహకులపై ఎంపీ మహేష్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ ఇళ్లలో ఇలాగే ఉంటుందా అని నిర్వాహకులను ప్రశ్నించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భవిష్యత్తు అందించే ట్రిపుల్ ఐటీలు ప్రభుత్వానికి ఎంతో ముఖ్యమైనవని వాటి నిర్వహణ విషయంలో గాని విద్యార్థులకు సౌకర్యాలు అందించే విషయంలో గాని తప్పుగా ప్రవర్తిస్తే చర్యలకు ప్రభుత్వం వెనకాడదని హెచ్చరించారు.

గ్రామీణ రోడ్ల అభివృద్ధికి రూ.70 వేల కోట్లు

ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం, అనపర్తి : వరదల్లో దెబ్బతిన్న రైతులకు ఎకరాకు రూ.10 వేలు కూటమి ప్రభుత్వం ప్రకటించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరద బాధితులను విజయ వంతంగా ఆదుకున్నారని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం రాజ మహేంద్రవరంలో బిజెపి ఎమ్మెల్యే నల్లమిల్లి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అద్భుతమైన పథకాలు ప్రజలకు అందించనుందని గ్రామీణ రోడ్లు అభివృద్ధి చేసేందుకు రూ. 70 వేల 125 కోట్లు విడుదల చేస్తుందని చెప్పారు. దీంతో 62 వేల కిలోమీటర్ల రోడ్లు అభివృద్ధి జరగనున్నాయని అదే విధంగా 25 మెగావాట్ల జలవిద్యుత్ కేంద్రాలకు ప్రోత్సాహకాలు అందించడానికి 12 వేల 25 కోట్లు కేటాయించడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి తెలిపారు. విద్యుత్ వాహనాలు ప్రోత్సహించేందుకు 14 వేల కోట్లు సబ్సిడీగా కేటాయించిందని అన్నారు. విపత్తులను అధిగమించేందుకు, నష్టాలను తక్షణ అంచనా వేయడానికి నూతన టెక్నాలజీ అందుబాటులోకి రాబోతుందని ఆయన పేర్కొన్నారు. 269 కోట్లతో రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్ అభివృద్ధికి ఎంపి చర్యలు చేపట్టి పనులు సమీక్షించడం జరిగిందని అన్నారు. కొవ్వూరు-భద్రాచలం రైల్వే లైన్ నిర్మాణానికి ఎంపీ పురందేశ్వరి కృషి చేస్తున్నారన్నారు. ఏపీకి కేంద్రం నుంచి 74 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులు మంజూరయ్యాయని అన్నారు. పుష్కరాల సమయానికి రాజమండ్రి, కొవ్వూరు, గోదావరి రైల్వే స్టేషన్లు అభివృద్ధి పూర్తవుతుందని నల్లమిల్లి వివరించారు. కాగా కొద్ది సమాచారం లోపం వలన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి అందుబాటులో ఉండటం లేదనే ప్రచారం జరుగుతోందని ఇది వాస్తవం కాదని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పుదుచ్చేరి, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో బిజెపి సభ్యత్వాల నమోదు బాధ్యతల నిర్వహణలో ఆమె ఉన్నారని ఎమ్మెల్యే నల్లమిల్లి తెలిపారు.

'స్వచ్ఛతా హి సేవా' కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాలి :కలెక్టర్

విశాలాంధ్ర-భీమవరం: ఈనెల 17 నుంచి అక్టోబరు 2 వరకు నిర్వహించే స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులతోను, మీకోసం సమావేశ మందిరంలో పంచాయతీరాజ్, డ్వామా, ఆర్‌డబ్ల్యూఎస్, వైద్య శాఖ తదితర అధికారులతో విడివిడిగా సమావేశం అయ్యారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి చేపట్టిన ముందస్తు ప్రణాళిక చర్యలపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. కలెక్టర్ చదలవాడా నాగరాణి మాట్లాడుతూ భారత ప్రభుత్వం సూచనల మేరకు ప్రతి సంవత్సరం స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 17 నుండి అక్టోబరు 2వ తేది వరకు "క్లీన్లీనెస్ ఈజ్ సర్వీస్" అనే నినాదంతో వివిధ కార్యక్రమాలు నిర్వహిం చనున్నట్లు తెలిపారు. చెత్త నుంచి సంపద సృష్టించే అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మురికి కాల్వలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, చెత్త నిల్వ లేకుండా చూడాలన్నారు. నీటి వనరులు కలుషితం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 3,67,000 మంది విద్యార్థులకు డి వార్మింగ్ టాబ్లెట్లను అందించే లక్ష్యంగా జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల సహకారంతో వైద్య సిబ్బంది ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. చివరిగా స్వభావ్ స్వచ్ఛత-సంస్కార్ స్వచ్ఛత అనే నినాదంతో కూడిన సమాచారం గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ జె.ఉదయ భాస్కరరావు, అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, జెడ్ పి. డిప్యూటీ సీఈవో ఎస్.నిర్మల జ్యోతి, డిపిఒ ఆర్.విక్టర్, డి ఎల్ డి ఓ డాక్టర్ కేసిహెచ్ అప్పారావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్.ఇ నాగేశ్వరరావు, జిల్లాకు శాఖ అధికారి, జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్. గౌరీశ్వరరావు, డీఎంహెచ్వో డాక్టర్ డి.మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వరద ప్రాంతాల్లో సహాయక చర్యలు

విశాలాంధ్ర - జగ్గంపేట, కిర్లంపూడి : మండలంలోని రాజుపాలెంలో శుక్రవారం అధికారులు సహాయక చర్యలు ప్రారంభించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు పెద్దాపురం ఆర్డీవో జె.సీతారామారావు, హౌసింగ్ పీడీ సత్యన్నారాయణ తదితరులు దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరద ప్రాంతానికి దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి, ఎంత మేరకు ఇల్లు డామేజ్ అయ్యాయో రిపోర్ట్ తయారు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ గుప్తా డిఈ వి.శ్రీనువాస్, తహసీల్దార్ చిరంజీవి, హౌసింగ్ ఏఈ భవాని, రాజుపాలెం గ్రామ టిడిపి నాయకులు గంధం ఈశ్వరరావు, మాజీ ఎమ్‌పిటిసి గొడె దొరబాబు, భూపాలపట్నం గ్రామ సర్పంచ్ వీరరెడ్డి కాశీబాబు తదితరులు పాల్గొన్నారు.

17 నుండి గ్రామాల్లో స్వచ్ఛత సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర - కరప : ఈనెల 17 నుండి మండల అన్ని గ్రామాలలో స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాలు నిర్వహించాలని ఎంపీడీవో కె అప్పారావు తెలిపారు. మండల స్థాయిలో ఎంపీడీవో, ఈవో పిఆర్డి, ఆర్డబ్ల్యూఎస్ జేఈ, పంచాయతీ ఏఇ, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో, ఏపిఎం, పనిచేస్తారని గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, సిబ్బందితో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. 17వ తేదీన మండల లైన్ డిపార్ట్మెంట్ అధికారులు, గ్రామ సర్పంచులు పంచాయతీ కార్యదర్శులతో స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రతి గ్రామ పంచాయతీకి ఒక నోడల్ అధికారిని నియమించడం జరుగుతుందన్నారు ఈ నెల 17 నుండి వచ్చే అక్టోబర్ రెండో తేదీ వరకు ఈ కార్యక్రమాలు ఆయా తేదీలలో షెడ్యూల్ ప్రకారం నిర్వహించవలసి ఉంటుందని ఎంపీడీవో పేర్కొన్నారు.

వరద బాధితులకు సీపీఐ విరాళాల సేకరణ

విశాలాంధ్ర - గణపవరం: విజయవాడ వరద బాధితుల సహాయనిధికి సీపీఐ,జట్లు సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన విరాళాల సేకరణలో భాగంగా గణపవరంలో 14,125 రూపాయలు వచ్చినట్లు సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు చెప్పారు.వరదలతో సర్వస్వం కోల్పోయిన బాధితులను ఆదుకునేందుకు మానవతా దృక్పథంతో విరాళాలిచ్చిన దాతలకు భీమారావు కృతజ్ఞతలు తెలిపారు. సీపీఐ రాష్ట్ర వ్యాపిత పిలుపులో భాగంగా శుక్రవారం గణపవరంలో మెయిన్ రోడ్డులోని షాపులు వారి నుంచి నిధి సేకరణ చేశారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కలిశెట్టి వెంకట్రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.సీతారాంప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం ఉండి ఏరియా కార్యదర్శి తమరాని శ్రీనివాస్, జట్ల సంఘం మేస్త్రీలు తాడేల శ్రీనివాస్, షేక్ భాషా, చోడిగింజల శ్రీను, పిల్లి శ్రీనివాస్, లింగినీడి లక్ష్మినారాయణ, ఒంటెద్దు వెంకన్న, వీరనపల్లి సత్తియ్య పాల్గొన్నారు.

వరద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ

విశాలాంధ్ర - కొవ్వూరు : రాష్ట్రంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన రాష్ట్ర ప్రభుత్వం వారికి అండగా నిలబడి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని కొవ్వూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం కొవ్వూరు మండలం మద్దూరు గ్రామంలోని పునరావాస కేంద్రంలో ఉంటున్న కుటుంబాలకు నిత్యావసర సరుకులతో పాటు మూడు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే ముప్పటి వెంకటేశ్వరరావు అందించారు. కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సభ్యులకు కంటమనే రామకృష్ణ జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి ఎంపీపీ కాకర్ల నారాయణ, కొవ్వూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వట్టికూటి వెంకటేశ్వరరావు, సూర్యదేవర రంజిత్ కుమార్, మద్దూరు గ్రామ సర్పంచ్ ఉప్పులూరి ముని రాజేంద్రప్రసాద్, గ్రామ ఎంపీటీసీ అంబాటి నాగరాజు, గ్రామ అధ్యక్షులు పి. కృష్ణ, బిజెపి నాయకులు దేగల రాము, నాయుడు వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు బ్రహ్మకుమారీస్ విరాళం

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : విజయవాడ వరద బాధితుల సహాయార్థం తాడితోట శీలం సూకరాజు కాంప్లెక్స్ శాఖకు చెందిన బ్రహ్మ కుమారీలు విరాళం అందచేశారు. రూ. లక్ష చెక్ ను రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కు తిలక్ రోడ్డులోని వారి కార్యాలయంలో ఇంచార్జ్ బి కె.మోహన్, పలువురు బ్రహ్మ కుమారీలు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ విజయవాడను వరదలు ముంచెత్తడంతో వేలాది మంది అన్ని రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం. వారికి సహాయం అందించేందుకు ముందుకు వచ్చిన బ్రహ్మ కుమారీలను అభినందించారు. విజయవాడ ముంపు ప్రాంతాల ప్రజలను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

గణపతి నవరాత్రుల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర - తాళ్లరేవు : తాళ్ళరేవు మండలంలో పలు గణపతి ఆలయాలను ఎమ్మెల్యే దాట్ల సుబ్బ రాజు సందర్శించారు. జార్జి పేట గ్రామంలో శ్రీ దుర్గా మల్లేశ్వరి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో గణపతి నవరాత్రులలో భాగంగా శుక్రవారం జరిగిన అన్న సమారాధనలో ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు పాల్గొన్నారు. గుత్తుల సాయి, టేకు మోడీ లక్ష్మణరావు, వినోద్ రాజు, స్థానిక సర్పంచ్ గుత్తుల సత్యవేణి, సూరిబాబు, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు కూనప రెడ్డికామేశ్వరరావు, కడియం శ్రీను, జనసేన పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.